# కరీంనగర్ వార్త



కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

సోమవారం 5, జూన్ 2023 | 16 పేజీలు


2లో..

మావోయిస్టు కేంద్ర కమిటీ అగ్రనేత

# కటకం సుదర్శన్ కన్నుమూత



**జూన్ 5 నుండి ఆగస్టు 3వరకు దేశవ్యాప్తంగా సంస్మారక సభలు నిర్వహించాలని మావోయిస్టు కేంద్ర, రాష్ట్ర కమిటీల పిలుపు**

**జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** భారత విప్లవోద్యమ నాయకుడు, భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) కేంద్ర కమిటీ పొలిట్ బ్యూరో సభ్యుడు కామ్రేడ్ ఆనంద్ అలియాస్ కటకం సుదర్శన్ మే 31వ తేది మధ్యాహ్నం 12.20 నిమిషాల సమయంలో దండకారణ్య గెరిల్ల జోన్‌లో గుండెపోటుతో మృతి చెందినట్లు మావోయిస్టు కేంద్ర కమిటీ మీడియా అధికార ప్రతినిధి అభయ్, తెలంగాణ మావోయిస్టు రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్‌లు వేరు వేరు ప్రకటనలో ఆదివారం పేర్కొన్నారు.

# ఆరోగ్యంగా ఉండేందుకు సైకిల్ నడపాలి

- సైకిల్ తొక్కడం వల్ల పర్యావరణానికి మేలు - జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్

**కరీంనగర్ ప్రభాతవార్త:** మానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఉండేందుకు ప్రతి ఒక్కరు సైకిల్ నడపాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ అన్నారు.

16వ పేజీలో...






సవాళ్ళను సమర్థవంతంగా ఎదుర్కొంటూ సమాజంలో

# శాంతి స్థాపన కోసం పోలీసులు కృషి

**రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్**



2లో...

**కరీంనగర్ ప్రభాతవార్త:** సమాజంలో శాంతిస్థాపన కోసం ఎన్నో సవాళ్ళను సమర్థవంతంగా ఎదుర్కొంటూ పోలీసులు అందిస్తున్న సేవల వల్లనే నేడు సమాజం ప్రశాంతంగా వర్ధిల్లుతోందని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు.










# సవాళ్ళను సమర్ధవంతంగా ఎదుర్కొంటూ సమాజంలో శాంతిస్థాపన కోసం పోలీసులు కృషి

మొదటి పేజి తురువాయి..

కల్లోల జిల్లాగా పేరుగాంచిన కరీంనగర్ నేడు శాంతియుతంగా వర్ధిల్లేందుకు పోలీసులు అందించిన సేవలు నిలువెత్తు సాక్ష్యాలని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భాన్ని పురస్కరించుకుని కరీంనగర్ కమిషనర్ పోలీసులు ఆదివారం సురక్ష దినోత్సవం పేరిట పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన కార్యక్రమానికి రాష్ట్ర బిసి సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలీసులు కుటుంబాలకు దూరంగా ఉంటూ రేయింబవళ్ళు అలుపెరుగకుండా నిర్వహిస్తున్న సేవల ఫలితంగా లక్షల కుటుంబాల్లో వెలుగురు నిండుకుంటున్నాయన్నారు. కరుడుగట్టిన నేరస్తులు, అసాంఘిక శక్తులపై పిడియాక్ట్‌లను అమలు చేయడం ద్వారా నేరాలు నియంత్రణలోకి వస్తున్నాయని తెలిపారు. డ్రంకెన్ డ్రైవ్‌ల నిర్వాహణతో ప్రమాదాలు తగ్గుముఖం పట్టడమే కాకుండా, ఎంతోమంది ప్రాణాలు రక్షించబడుతున్నాయని చెప్పారు. లేక్ పోలీస్ ఏర్పాటుతో మానేరు డ్యాం పరిసర ప్రాంతాల్లో అసాంఘిక కార్యకలాపాలు తగ్గాయని తెలిపారు. డ్యాంలో ఆత్మహత్యాయత్నాలకు పాల్పడిన వందలాదిమందిని రక్షించి, వారికి కుటంబ సభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్‌లు నిర్వహిస్తూ అందిస్తున్న సేవలను అభినందించారు. కరోనా విజృంభన సమంలో పోలీసులు ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి సేవలిందించారని కొనియాడారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగంతో ఎలాంటి నేరాలైన త్వరితగతిన ఛేదించబడుతున్నాయని చెప్పారు. ఆసుపత్రిలో బాలిక ఆపహరణ, పలు రోడ్డు ప్రమాదాలు, పలు సంచలనాత్మకమైన సంఘటనలు చేధించబడిన విషయాన్ని ఉదహరించారు. కల్లోల జిల్లాగా పేరుగాంచిన కరీంనగర్ పోలీసులు అహర్నిషలు శ్రమించి ఎంతోమంది అజ్ఞాత తీవ్రవాదులను జనజీవన స్రవంతిలోకి తీసుకువచ్చారని, నేడు వారందరూ సమాఆజంలో గౌరప్రదంగా కొనసాగుతున్నారని, ఈ కీర్తి పోలీసులకు మాత్రమే దక్కుతుందని చెప్పారు. నిరుద్యోగ యువత కో సం జాబ్ మేళాలు, యువతకు కేరీర్ గైడెన్స్ అందించడం కోసం ప్రేరణ లాంటి కార్యక్రమాల నిర్వాహణ పోలీసులకు ప్రత్యేక గుర్తింపును తీసుకురావడంతోపాటు యువతను సన్మార్గంలో పయనింపజేయడం, వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దడం సమాజాభివృద్ధిపట్ల పోలీసులకు ఉన్న బాధ్యతను తెలియజేస్తున్నదని పేర్కొన్నారు.

**అనంతర పోలీస్ కమీషనర్ ఎల్.సుబ్బరాయుడు మాట్లాడుతూ..:** తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తరావ్త పోలీస్ శాఖ సాంకేతికంగా ఊహించని రీతిలో అభివృద్ధి చెందిదని, ఫలితంగా పలు నేరాలు త్వరితగతిన ఛేదించబడటమే కాకుండా, నేరాల నియంత్రణకు పగడ్బంది చర్యలు తీసుకోవడం జరుగుతున్నదన్నారు. ప్రజల ఫిర్యాదులపై సత్వరం స్పందిస్తూ, పరిష్కరిస్తూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సేవలదించేందుకు పోలీస్ శాఖ సిద్ధంగా ఉందని, అన్ని వర్గాలకు చెందిన ప్రజలు తమవంతు సహకారం అందిస్తూ పోలీసుల సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

**సమర్ధవంతమైన సేవలకు ప్రశంసాపత్రాలు..:** కమీషనరేట్ పోలీస్ శాఖలో సమర్ధవంతమైన సేవలందించిన వివిధ విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బంది 250 మందికి ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్, కరీంనగర్ మేయర్ వై.సునీల్‌రావు, సుడా చైర్మన్ జీవి. రామకృష్ణరావు, కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రాజు, జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్, అడిషనల్ కలెక్టర్(స్థానిక సంస్థలు) గరిమ అగర్వాల్, ట్రైనీ కలెక్టర్ లెనిన్ వాత్సల్ టోప్పొ, జిల్లా అగ్ని మాపక వాఖ అధికారి వెంకన్న, అడిషనల్ డిసిపిలు ఎస్.శ్రీనివాస్(శాంతి భద్రతలు), ఎం.భీంరావ్(సీఏఆర్), ట్రైనీ ఐపిఎస్ అధికారి మహేష్‌బాబా సాహెబ్, ఏసీపీలు తుల శ్రీనివాసరావు, టి.కరుణాకర్‌రావు, వెంకటరెడ్డి, విజయ సారధి, సత్యనారాయణ, విజయ్‌కుమార్, కాశయ్య, గంగాధర్, సిప్రతాప్, ఎస్బిఐ జి.వెంకటేశ్వర్లు, కరీంనగర్ డెయిరీ చైర్మన్ చల్మెడ



రాజేశ్వరరావుతోపాటు పోలీసు, వివిధ శాఖలకు చెందిన అధికారులు, మినిస్టీరియల్ విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సురక్ష దినోత్సవం ప్రదర్శనకు విశేష స్పందన..: రాష్ట్ర అవతరణ సందర్భాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వివిధ విభాగాలకు చెందిన పోలీసులు, ఆ విభాగాల పనితీరును తెలియజేస్తూ కరీంనగర్‌లో నిర్వహించిన భారీ వాహనాల ప్రదర్శకు విశేష స్పందన లభించింది. పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఈ ర్యాలీని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్, చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్, జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్, పోలీస్ కమిషనర్ ఎల్.సుబ్బరాయుడుతో కలిసి ప్రారంభించారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్ నుండి ప్రారంభమైన ప్రదర్శన వన్ టౌన్ పోలీస్ స్టేషన్, కమాన్ చౌరస్తా, ఇందిరాచౌక్, ఐబి చౌరస్తా, కోర్టు చౌరస్తా, మంచిర్యాల చౌరస్తా, గాంధీరోడ్, రాజీవ్ చౌక్, తెలంగాణ అమరవీరుల స్థూపం మీదుగా తిరిగి పోలీస్ పరేడ్ గ్రౌండ్‌కు చేరుకుంది. 70కి పైగా వాహనాల శ్రేణితో ఈ భారీ ప్రదర్శన జరిగింది. ప్రదర్శనలో భాగంగా పోలీస్‌శాఖలోని వివిధ విభాగాలు, అధికారులకు చెందిన వాహనాలు ఉన్నాయి. సౌండ్ సిస్టంతో కూడిన వాహనం, వజ్ర, ట్రాఫిక్ బుల్లెట్ మోటర్ సైకిళ్ళు, కమెండోలు, టాస్క్ ఫోర్స్, రోబో విభాగం, డాగ్ స్క్వాడ్ లేక్ పోలీస్ సివిల్, సిటి ఆర్మ్‌డ్ రిజర్వ్ విభాగాలు, షీటీం, బ్లూకోల్ట్స్, పెట్రోకార్, కళాబృందం, పాస్ పోర్ట్ వెరిఫికేషన్, సైబర్ ఫోరెన్సిక్ ల్యాబ్, క్లూస్ టీం, పోలీస్ బ్యాండ్, అగ్ని మాపక శాఖ విభాగంతోపాటు కమిషనరేట్‌లోని పోలీసు అధికారుల వాహనాలతో ఈ ప్రదర్శన కొనసాగింది.

**స్కేటింగ్‌తో చిన్నారుల స్వాగతం:** ఈ ర్యాలీలో పాల్గొన్న వివిధ వాహనాల్లో ఉన్న వివిధ విభాగాలకు చెందిన పోలీసులకు జాతీయజెండా చేతబూని స్కేటింగ్ చేస్తూ చిన్నారులు ఇందిరా చౌక్ వద్ద స్వాగతం పలికారు. ఈ స్వాగతం ప్రక్రియ ప్రధాన ఆకర్షణగా నిలిచింది. పోలీసులకు స్వాగతం పలికిన చిన్నారులకు మంత్రి గంగుల కమలాకర్, జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణణ్, పోలీస్ కమిషనర్ ఎల్.సుబ్బరాయుడులు అభినందించారు.

**బాంబులు నిర్వీర్యం, అగ్నిప్రమాదాలు సంబంధించిన సందర్భాల్లో సేవలపై ప్రదర్శన:** ఈ ప్రదర్శనలో భాగంగా ఇందిరా చౌక్ వద్ద అమర్చబడిన బాంబులను గుర్తించడం, ఎక్కువ ప్రాణనష్టం, అస్థినష్టం జరగకుండా వాటిని నిర్వీర్యం చేసే విధానాన్ని బాంబ్ డిస్పోజబుల్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌లు ప్రదర్శించాయి. అగ్నిప్రమాదాలు సంభవించిన సందర్భాల్లో మంటలను ఆర్పేందుకు తీసుకునే చర్యలపై అగ్ని మాపకశాఖ అధికారులు సిబ్బంది ప్రదర్శన ఆకట్టుకుంది. బాంబులను గుర్తించడం, నిర్వీర్యం చేయడం, అగ్ని ప్రమాదాలు సంభవించిన సందర్భంలో చేసే సహాయక చర్యలపై ప్రదర్శనలిచ్చున పోలీస్ శాఖలోని డాగ్ స్క్వాడ్, బాంబ్ డిస్పోజబుల్ స్క్వాడ్, అగ్నిమాపక సిబ్బందిని మంత్రి గంగుల కమలాకర్, జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణణ్, పోలీస్ కమీషనర్ ఎల్.సుబ్బరాయుడు అభినందించారు.

# ఫ్రెండ్లీ పోలీస్‌తోనే స్నేహభావం పెంపొందుతాయి

- తెలంగాణ పోలీసుల సేవలు గణనీయం - రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్





**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ఫ్రెండ్లీ పోలీస్ తోనే స్నేహభావం పెంపొందిస్తాయని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు.తెలంగాణ ఫ్రెండ్లీ పోలీసింగ్ వ్యవస్థ దేశానికే మార్గనిరేశకంగా నిలిచిందన్నారు.పోలీస్ శాఖకు ఊహించని విధంగా బడ్జెట్ కేటాయించి పోలీస్ వ్యవస్థను పటిష్టం చేశారని తెలిపారు.హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్స్ సెంటర్ (సిసిసి)తో నిఘా వ్యవస్థ మెరుగై ప్రపంచ స్థాయిలో గుర్తింపు వచ్చిందన్నారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం సురక్ష దినోత్సవం సందర్భంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న మంత్రి కొప్పుల ఈశ్వర్,జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష,ఎమ్మెల్యేలు సంజయ్‌కుమార్,విద్యాసాగర్,జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్,ఎస్పీ భాస్కర్,జిల్లా గ్రంథాలయ చైర్మన్ డా.చంద్రశేఖర్‌గౌడ్, డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి,అదనపు కలెక్టర్లు బిఎస్ లత,మంద మకరంద్,రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు చీటి వెంకట్‌రావు,మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్,జెడ్పిటిసిలు,కౌన్సిలర్లు,ప్రజా ప్రతినిధులు, డిఎస్పీలు, సిఐలు,ఎస్సైలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 5న ప్రజావాణి కార్యక్రమం రద్దు

- జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ఈనెల 5వ తేది సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో జిల్లా అధికారులు, ఉద్యోగులు నిమగ్నమై ఉన్నందున ఈనెల 5వ తేది సోమవారం నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించి జిల్లా యంత్రాగానికి సహకరించాలని ఆమె కోరారు.

### మావోయిస్టు కేంద్ర కమిటీ అగ్రనేత

# కటకం సుదర్శన్ కన్నుమూత

మొదటి పేజి తురువాయి..

ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బెల్లంపల్లి పట్టణంలో కార్మిక కుటుంబంలో పుట్టి పెరిగిన కటకం సుదర్శన్ బెల్లంపల్లి పట్టణంలో ప్రాథమిక విద్యను పూర్తి చేసినట్లు ప్రకటనలో పేర్కొన్నారు. మైనింగ్ డిప్లొమా అభ్యసించడానికి హైద్రాబాద్ వెళ్లిన సుదర్శన్ అక్కడ కమ్యూనిస్టు రాజకీయాల ప్రభావం వల్ల విప్లవ రాజకీయాల వైపు 1974-75 సంవత్సరంలో రాడికల్ విద్యార్థి సైద్దాంతిక సిద్ధాంతాలతో పార్టీలో పనిచేసారు. శ్రీకాకుళం రైతాంగ పోరాటాలు రాజకీయల్లోకి క్రియాశీలకంగా చేరిపోయాడు. శ్రీరాంపూర్ ఏరియాలో కోల్డ్ బెల్ట్ కార్మికులను ఉద్యమం వైపు నడిపించి అప్పటి ఎమర్జెన్సీ కాలంలో సిపిఐఎంఎల్ కొండపల్లి సీతారామయ్య నాయకత్వంలో బెల్లంపల్లి, శ్రీరాంపూర్, మందమర్రి, రామకృష్ణాపూరం, లక్షట్‌పేట ప్రాంతాలలో పార్టీ బలోపేతానికి కృషి చేసారు. 1979లో కామ్రేడ్ నల్ల ఆదిరెడ్డి, కామ్రేడ్ కటకం సుదర్శన్, గజ్జెల గంగారంతో ఆదిలాబాద్ జిల్లాలో కమిటీ ఏర్పడింది. కటకం సుదర్శన్ నాయకత్వంలో ఆదివాసి గ్రామీణ ప్రాంతాలలోని భూపోరాటాలను నిర్మించి ఆయన విస్తరింపచేసినట్లు కేంద్ర, రాష్ట్ర కమిటీలు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. భూస్వాముల భూములను స్వాధీనం చేసుకుని ఆదివాసులకు సాగుచేసుకునే అవకాశం కల్పించాడు. 1981 ఏప్రిల్ 20న ఇంద్రవెల్లిలో విచక్షణ రహితంగా కాల్పులు జరిపి 70మంది అమాయక ప్రజలను కాల్చి చంపిన సంఘటనకు కటకం సుదర్శన్ ప్రత్యక్ష సాక్షి. 1980లో ఆదిలాబాద్ గడ్చిరోలి, బస్తార్, తూర్పు గోదావరిఖని కలుపుకుని దండకారుణ్యంగా ఆనాడు మావోయిస్టు పార్టీ ఎన్నుకున్నది. ఉద్యమాలను విస్తరింపజేయడంతో 1985లో ఫారెస్ట్ లైజన్ కమిటీ (ఎఫ్ఎల్‌సి) ఏర్పాడిన కమిటీలో సభ్యుడుగాను, ఆ తర్వాత 1987-95 వరకు ఫారెస్టు కమిటీలో సభ్యుడుగాను కొనసాగారు. 1995లో కొత్తగా ఏర్పడిన ఉత్తర తెలంగాణ స్పెషల జోన్ కమిటీ (ఎన్‌టిఎస్‌జెడ్‌సి)కి కార్యదర్శిగా సుదర్శన్‌ను నియమాకం చేసినట్లు మావోయిస్టు కమిటీ లేఖలో పేర్కొంది. 1995లో జరిగిన ఆల్ ఇండియా స్పెషల్ కాన్ఫరెన్స్‌లో సుదర్శన్‌ను కేం ద్ర కమిటీ సభ్యుడిగా ఎన్నుకున్నట్లు తెలిపారు. 2001లో జరిగిన 9వ కాంగ్రెస్ కమిటీ సభ్యుడిగా, పొలిట్ బ్యూరో సభ్యుడిగాను ఎన్నుకుంది. 2007లో జరిగిన 9వ ఐక్యత కాంగ్రెస్‌లో తిరిగి మరోసారి కేంద్ర కమిటీ సభ్యుడుగా, పొలిట్ బ్యూరోగా సుదర్శన్ కు బాధ్యతలు అప్పగించారు. 2001నుండి 2017 వరకు మావోయిస్టు కేం ద్ర కమిటీలో సిఆర్‌బి కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ భారత విప్లవోద్యమానికి ఎనలేని సేవలు అందించారని కేంద్ర, రాష్ట్ర కమిటీలు తమ లేఖలో నివాళులు అర్పించాయి. సిపిఐ (ఎంఎల్) పిపుల్స్ వార్‌లో రెండు సంక్షోబాలు ఏర్పడినప్పుడు 1985లో కెజి సత్యమూర్తి సృష్టించిన సంక్షోభం, 1992 కొండపెల్లి సీతారామయ్య సృష్టించిన సంక్షోభంలోను మావోయిస్టు అగ్రనేత కటకం సుదర్శన్ ధృడంగా నిలబడి మవోయిస్టు క్యాడర్‌ను చెక్కుచెదరకుండా నిలబెట్టారు. తన చివరి క్షణాలలో కేంద్ర కమిటీ తీవ్రమైన కీలక తీర్మానాలు రాస్తురాస్తునే తూది శ్వాస విడిచినట్లు లేఖలో పేర్కొన్నారు. దేశంలో ఉన్న సాయుద పోరాట మార్గంలో పనిచేస్తున్న విప్లవ గ్రూపులను ఐక్యం చేసి సిపిఐ (మావోయిస్టు) ఏర్పాటులో కటకం సుదర్శన్ ప్రధాన భూమిక పోషించినట్లు కేం ద్ర, రాష్ట్ర కమిటీలు పేర్కొన్నాయి. కామ్రెడ్ సుదర్శన్ పత్రిక రంగంలో విశేష కృషి చేసాడు, కేంద్ర, రిజినల్ భ్యూరో రాజకీయ క్రాంతి పత్రికను నడిపించాడు. పీపుల్స్ మార్చ్ పత్రికకు బాధ్యత వహిస్తూ అంతర్జాతీయంగా భారత విప్లవ రాజకీయాలను ప్రభావితం చేసాడు. ఆదిలాబాద్ జిల్లా విప్లవ నాయకత్వం వహించినప్పుడు అక్కడి స్థితిని ప్రతిబింబించేలా వసంతగీతం నవలలు రాసాడు. ఇంద్రవెల్లి 40ఏళ్ల పోరాట స్పూర్తిని ఎత్తిపడుతూ చారిత్ర్మాతకమైన డాక్యుమెంట్‌ను రచించాడు. తన జీవితాన్నే విప్లవోద్యమానికి అంకితం చేసిన కటకం సుదర శ్న‌కు కేంద్ర, రాష్ట్ర కమిటీలు వినమ్రంగా జోహార్లు అర్పిస్తున్నదని పేర్కొన్నారు. కటకం సుదర్శన్ కుటుంబానికి బంధుమిత్రులకు ప్రగాఢ సానుబూతి తెలుపుతుంది. కామ్రెడ్ సుదర్శన్ ఆశయాలను, ఆదర్శాలను తుది వరకు తీసుకెళ్తామని కేంద్ర, రాష్ట్ర కమిటీల మావోయిస్టు బాధ్యులు అభయ్,జగన్‌లు తమ లేఖల్లో పేర్కొన్నారు.

**ఘనంగా అంత్యక్రియలు...:** గుండెపోటుతో మృతి చెందిన విప్లవ యోదుడు కామ్రెడ్ సుదర్శన్ అంత్యక్రియలు ఈ నెల 2వ తేదిన ప్రజావిముక్తి గెరిల్ల సైన్యం (పిఎల్‌జిఎ) కార్యకర్తలు, నాయకులు, కమాండర్‌లు స్మారక సభల్లో పాల్గొని విప్లవ సాంప్రదయాలతో ఆయన అంత్యక్రియలను ఘనంగా నిర్వహించినట్లు మావోయిస్టు కేంద్ర కమిటీ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది.

**జూన్ 5 నుండి ఆగస్టు 3 వరకు సంస్మరణ సభలో నిర్వహించాలి..:** తవిప్లవోద్యమానికి బాటలు వేసి తన 40సంవత్సరాల జీవితాన్ని తాడిత పీడిత ప్రజల కోసం దారబోసి అనారోగ్యంతో మృతి చెందిన కామ్రెడ్ కటకం సుదర్శన్ సంస్మరణ వారోత్సవాలను ఈ నెల 5వ తేధి నుండి ఆగస్టు 3 వరకు ఘనంగా నిర్వహించాలని మావోయిస్టు కేంద్ర, రాష్ట్ర కమిటీలు తమ ప్రకటనలో పేర్కొన్నాయి. దేశ వ్యాప్తంగా గ్రామాలలో, పట్టణాలలో, నగరాలల్లో, స్కూలు, కాలేజీ, యూనివర్సిటీ, పారిశ్రామిక సేవారంగాలల్లో పనిస్థలాల అన్నింటిలోను కామ్రెడ్ సుదర్శన్ సేవలను కొనియాడాతూ ఆయన అమరత్వాన్ని స్మరించే విధంగా దేశ ప్రజానికానికి సంస్మరణ వారోత్సవాలు నిర్వహించవల్సిందిగా కేం ద్ర, రాష్ట్ర మావోయిస్టు నేతలు అభయ్, జగన్‌లు తమ వేరు వేరు లేఖల్లో పిలుపునిచ్చారు.

# ప్రభుత్వ వైద్య రంగానికి పెద్దపీట

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో కార్పోరేట్ వైద్యం

## రోగులు ప్రభుత్వ ఆసుపత్రులు వినియోగించుకోవాలి

## ర్ట్రాష సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

రాష్ట్ర ప్రభుత్వం వైద్యరంగం అభివృద్ధి,నూతన ఆసుపత్రులు ఏర్పాటుతో పాటు మెడికల్ కళశాలలు ఏర్పాటు చేయడం జరుగుతుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆదివారం రూ.16 కోట్లతో క్రిటికల్ కేర్ హాస్పిటల్ భవన నిర్మాణానికి,రూ.3.60 కోట్లతో కేంద్ర ఔషద గిడ్డంగి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్,ఎమ్మెల్యే సంజయ్‌కుమార్,కల్వకుంట్ల విద్యాసాగర్,జెడ్పి చైరపర్సన్ దావ వసంతసురేష్,కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష,జిల్లాగ్రంథాలయ చైర్మన్ డా.చంద్రశేఖర్‌గౌడ్,డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డిలు ఉన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని 33 జిల్లాలో నూతనంగా మెడికల్ కాలేజితోపాటు నూతన ఆసుపత్రులు నిర్మాణాలు చేపట్టడం జరిగిందిని,అంతేకాకుండా వైద్యులను సిబ్బందులను ఏర్పాటు చేసి రోగులకు కార్పోరేట్ ఆసుపత్రుల వల్లే వైద్యం అందించడం జరుగుతుందన్నారు.ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఆసుపత్రిలోనే రక్తమూత్ర పరీక్షలతో పాటు స్కానింగ్,ఎక్స్ రే తదితర యూనిట్లను ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతి ఒక్క రోగి ఈ యూనిట్లను ఉచితంగా వినియోగించుకోవాలని పేర్కొన్నారు.అనంతరం జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్,జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాష,ఎమ్మెల్యే సంజయ్‌కుమార్,విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ క్రిటికల్ కేర్ యూనిట్‌తో ఎమర్జెన్సీ సేవలు ప్రజలకు అందుబాటులోకి వస్తాయని అన్నారు.నాణ్యమైన ఐసియూ అందుబాటులోకి వస్తుందని ప్రమాదాలు జరిగినప్పుడు సత్వర సేవలు అందుతాయని ప్రాణాపాయం తగ్గుతుందని అన్నారు.ముఖ్యమంత్రి కెసిఆర్ మెడికల్ కాలేజి మంజూరు చేసినప్పుడు సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రి సైతం మంజూరు చేయాలని కోరడం జరిగిందని అన్నారు.మాత శిశు ఆసుపత్రి ప్రారంభం సందర్భంగా ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు,క్రిటికల్ కేర్ యూనిట్ మంజూరుకు హామీ ఇచ్చారని గుర్తుచేశారు.రాష్ట్రంలో 8



క్రిటికల్‌కేర్ యూనిట్లు మంజూరు కాగా జగిత్యాలలో మొదటగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అన్నారు.మంజూరుకు కృషి చేసిన మంత్రి హరీష్‌రావు,కొప్పుల ఈశ్వర్,ముఖ్యమంత్రి కెసిఆర్‌కు జిల్లా ప్రజల తరుపున ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బిఎస్ లత,మంద మకరంద్,రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు చీటి వెంకట్‌రావు,మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్,కౌన్సిలర్ జుంబర్తి రాజ్‌కుమార్,కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నవ సమాజ నిర్మాణంలో పోలీసులది కీలక పాత్ర

## - సాంకేతికత వినియోగంలో దేశంలో తెలంగాణ పోలీస్ ముందుంటుంది

*పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.*

నవ సమాజ ఏర్పాటుకు, ఒక ప్రాంత అభివృద్ధిలో శాంతి భద్రతలను పటిష్టంగా నిర్వహించే పోలీసు అధికారులు కీలక పాత్ర పోషిస్తారని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలోసురక్షా దినోత్సవంను ఎబి గార్డెన్స్‌లో నిర్వహించి గెట్ టూ గెథర్ కార్యక్రమంలో పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, డిసిపి వైభవ్ గైక్వాడ్‌లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడైనా అభివృద్ధి జరగాలంటే శాంతి భద్రతలు చాలా కీలకమని, మంచి శాంతి భద్రతలు ఉంటే పెట్టుబడులు వస్తాయని, వాణిజ్య వ్యాపారాలు విస్తరించి, ఆర్థిక అభివృద్ధి జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పోలీసులకు అవసరమైన సదుపాయాలను, వసతులను కల్పిస్తూ ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందించిందని, అత్యధిక సాంకేతికత పోలీసులకు అందించడంతో ఏ మూలన చిన్న సంఘటన జరిగినా వెంటనే పసిగట్టి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నేడు పోలీసు శాఖ అందిస్తున్న విశిష్ట సేవలను గుర్తు చేసుకుంటూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నామని, ప్రజలను రక్షించే పోలీసు శాఖ, ట్రాఫిక్ పోలీసు, అగ్నిమాపక సిబ్బంది సేవలు ప్రశంసనీయమని అన్నారు. అనంతరం పోలీసు శాఖలో ఉత్తమ సేవలందించిన 40 మంది అధికారులను సన్మానించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వి.లక్ష్మీనారాయణ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, ఎసిపి మహేందర్, సిఐ ప్రదీప్, ఎస్ఐ మహేందర్ యాదవ్, పోలీసు అధికారులున్నారు.

# అనుమతి లేని, అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ స్కూల్స్‌పై చర్యలు తీసుకోవాలి

*కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:*

కరీంనగర్ జిల్లాలో ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా నడుపుతున్న పాఠశాలలపై, అలాగే విచ్చలవిడిగా అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు భీమా సాహెబ్ ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం నగరంలో జరిగిన గిరిజన సంఘం కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు ఇష్టానుసారంగా ఫీజుల దోపిడి చేస్తూ విద్యార్థులకు చదువుని అమ్ముకుంటూ వారిని చదువుకు దూరం అయ్యేలా కార్పొరేట్ శక్తులు వ్యవహరిస్తున్నాయి. ట్యూషన్ ఫీజుల పేరిట వేలాది రూపాయలు దండుకుంటున్నారని, దీన్ని నియంత్రించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ప్రైవేట్, కార్పొరేట్ శక్తులు అధిక ఫీజులు వసూలు చేస్తుంటే ప్రభుత్వ అధికార యంత్రాంగం పట్టించుకోకుండా కార్పొరేట్, ప్రైవేట్ వ్యక్తులకు కొమ్ము కాస్తూ విద్యను నీరుగారుస్తున్న పరిస్థితి జిల్లాలో





నెలకొందని, తక్షణం ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇకనైనా ప్రభుత్వాధికారులు స్పందించి ఫీజులు కోసం నియంత్రించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. లేకపోతే జిల్లాలో విద్యార్థి సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు బోడా మోహన్ నాయక్, నగర అధ్యక్ష కార్యదర్శులు ప్రకాష్‌నాయక్, రవీందర్ నాయక్, జిల్లా నాయకులు లక్‌పతి నాయక్, శ్రీనివాస్ నాయక్, తిరుపతి రమేష్, సురేష్, రఘు తదితరులు పాల్గొన్నారు.

# కిశోర బాలికలకు రక్తహీనత గురించి అవగాహన

*గొల్లపల్లి,ప్రభాతవార్త :*

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం వెనుగుమట్ల గ్రామంలో సర్పంచ్ గుడ్ల లక్ష్మిరాజేశం ఆధ్వర్యంలో ఐసిడిఎస్ అంగన్వాడీ రెండవ కేంద్రంలో కిశోర బాలికలకు రక్తహీనత గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అంగన్వాడీ సూపర్వైజర్ జ్యోతి మాట్లాడుతూ కిశోర బాలికలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు,ఆహారం మిల్లెట్స్,పండ్ల రసాల యొక్క ప్రాముఖ్యత వాటి ద్వారా కలిగే ఉపయోగాలను రోగ నిరోదక శక్తి పెంచుకొని ఏ విధంగా బయటపడాలో వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుడ్ల లక్ష్మిరాజేశం,ఎమ్‌పిఎచ్ కరుణ,అంగన్వాడీ టీచర్లు అంగన్వాడీ ఆయాలు,ఆశవర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# -చనిపోయిన స్నేహితుని కుటుంబానికి అండగా చిన్ననాటి మిత్రులు

## -రూ.లక్ష వరకు ఆర్థిక సాయం

*కోనరావుపేట,ప్రభాతవార్త*



'స్నేహానికి కన్న మిన్న లోకానాల లేదురా' అనే పాటకు నిదర్శనంగా చిన్న నాటి స్నేహితులు నిలుస్తున్నారు. చిన్నప్పుడు తమతోపాటుగా చదువుకున్న స్నేహితుడు అనారోగ్యంతో చనిపోతే, ఆ కుటుంబానికి తాము ఉన్నామంటూ భరోసా ఇవ్వడంతో పాటుగా ఆర్థిక సాయం చేసి, అందరి నోట శభాష్ అనిపించుకుంటున్నారు. కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామానికి చెందిన ముష్నం రమేష్‌గౌడ్ ఇటీవల అనారోగ్యం కారణాలతో మృతి చెందాడు. భార్య, పిల్లలు, తల్లి ఉండడంతో చిన్ననాటి స్నేహితులు ఆ కుటుంబానికి అండగా నిలువాలని అనుకున్నారు. అనుకున్నది తడువుగా చేయి చేయి కలిపి చందాలు పోగుచేశారుప. పదో తరగతి 2001 వరకు చదువకున్న పూర్వ విద్యార్థులందురూ చందాలు పోగు చేసి రూ. లక్ష వరకు జమా చేశారు. రూ. 50 వేల వరకు రమేష్ తల్లి పేరిటి బ్యాంక్ డిపాజిట్, మరో రూ.50 వేలు కూతురు పేరిట పిక్స్‌డ్ డిపాజిట్ చేసి, బ్యాంక్ బాండ్‌లను బాధిత కుటుంంబానికి అందజేశారు. చిన్న నాటి స్నేహన్ని మరువకుండా రోడ్డు పడ్డా ఆ కుటుంబానికి అండగా నిలిచిన స్నేహితులను స్థానికులు అభినందించారు. కుటుంబ సభ్యులే పట్టించుకోని ఈ రోజుల్లో, స్నేహానికి విలువ నిచ్చి తోటి మిత్రులు ఆ కుటంబానికి అండగా నిలువడం కాకుండే పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. రమేష్ గౌడ్ స్నేహితులు వంగపల్లి శ్రీనివాస్, గుండా తిరుపతిగౌడ్, పిల్లి చంద్రశేఖర్,నల్ల తిరుపతి,వెలిశాల లక్ష్మణ్,దాప పర్శరాములు, జన్నారపు విజయవ్, బాబు,రాజు తదితరులు అండగా నిలిచారు.

# దేశ సౌభాగ్యానికి రైతే వెన్నెముక



*జగిత్యాల,ప్రభాతవార్త :*

దేశ సౌభాగ్యానికి రైతులే కీలకమని టిబిసి జెఎసి రాష్ట్ర అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ అన్నారు.టిబిసి జెఎసి జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో నాగలి పండుగ సంబరాలు బ్రాహ్మణ వాడలోని సంఘ కార్యాలయంలో జరిగాయి.ఈ సమావేశంలో హరి అశోక్‌కుమార్ మాట్లాడుతూ ఖరీఫ్‌లో వ్యవసాయ పనులను ఏరువాక పున్నమితో ప్రారంభించడం శ్రేష్టమన్నారు.రైతులకు రైతుభీమా,రైతుబంధు,ఉచిత కరెంటు పథకాలు ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి కెసిఆర్ దేశానికే ఆదర్శం అని అన్నారు.కొండగట్టు పుణ్యక్షేత్రంలో రైతు బిడ్డలైన మున్నూరుకాపులు వ్యవస్థాపక అధ్యక్షుడు ఆరే దశరథం ఆధ్వర్యంలో నిత్యాన్నదాన సత్రం నిర్మాణం హర్షణీయమన్నారు.ఈ కార్యక్రమంలో టిబిసి జెఎసి యువజన అధ్యక్షుడు కూసరి అనిల్‌కుమార్,ప్రధాన కార్యదర్శి పంబాల రామ్‌కుమార్,మహిళా జెఎసి జిల్లా అధ్యక్షురాలు కస్తూరి శ్రీమంజరి,టిబిసి జెఎసి సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికులను కడుపులో పెట్టుకొని కాపాడుతున్న సిఎం కెసిఆర్

**- తెలంగాణోద్యమంలో సింగరేణి కార్మికుల పాత్ర కీలకమైంది**

**- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**



యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

రక్తాన్ని చెమటగా మార్చి తమ జీవితాలను ఫణంగా పెట్టి దేశానికి వెలుగు అందిస్తున్న సింగరేణి కార్మికులను సిఎం కెసిఆర్ కడుపులో పెట్టుకొని కాపాడుతున్నారని పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ధి ఉత్సవాలు, రామగుండం దశాబ్ధి ప్రగతి బాట కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఓసిపి 3 కృషి భవన్ వద్ద ఆయన గని కార్మికులతో గేట్ మీటింగ్ ఏర్పాటు చేసి మాట్లాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనోద్యమంలో సకల జనుల సమ్మెతో సింగరేణి కార్మికుల పాత్ర ఎంతో కీలకమైందని అన్నారు. సింగరేణి కార్మికులకు గుర్తింపు ఎన్నికల సమయంలో సిఎం కెసిఆర్ ఇచ్చిన ప్రతీ ఒక్క హామీని నిలబెట్టుకున్నారని అన్నారు. ప్రస్తుతం కేంద్రంలో ఉన్న మోడీ సర్కారు తీసుకుంటున్న నిర్ణయాలు సింగరేణి ఉనికి ప్రశ్నార్థకంగా మార్చేలా ఉందని అన్నారు. సింగరేణి బొంద పెట్టేందుకు మోడీ సర్కారు ఎన్నో కుట్రలను పన్నుతుందని అన్నారు. కార్మికుల హక్కుల రక్షణ, సింగరేణి సంస్థ పరిరక్షణ కోసం సింగరేణి కార్మికుల పక్షాన బిఆర్ఎస్, టిబిజికెఎస్ ఎల్లప్పుడూ ముందుండి పోరాడుతుందని అన్నారు. గతంలో జాతీయ సంఘాలు పోగొట్టిన ప్రధాన హక్కు వారసత్వ ఉద్యోగాలను టిబిజికెఎస్, తెలంగాణ ప్రభుత్వం కారుణ్య నియామకాల పేరిట తిరిగి తీసుకు రావడం జరిగిందని తెలిపారు. రామగుండంలో తాను ఎమ్మెల్యేగా గెలిచాక గతంలో ఎన్నడూ జరగని అభివృద్ధి చేసి చూపానని చెప్పారు. రానున్న రోజుల్లో రామగుండం ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం తనకు కల్పించాలని ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో టిబిజికెఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య, ఆర్జీ 2 ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్, కార్పొరేటర్లు బదావత్ శంకర్ నాయక్, పాముకుంట్ల భాస్కర్, మాదాసు రామ్మూర్తి, దేవ వెంకటేష్, కొంగర రవీందర్, కొత్త సత్యనారాయణ రెడ్డి, ఇనుముల సత్యం, చల్ల రవీందర్ రెడ్డి, సయ్యద్ హమీద్, జక్కుల దామోదర్ రావు, మేడి సదానందం, ఎర్రవెల్లి గోపాల్ రావు, పర్లపల్లి రవి, నారాయణదాసు మారుతి, జెవి రాజు, సారయ్య నాయక్, పులి రాకేష్, కుమార్ నాయక్, సంధ్యారెడ్డి, వంగ వీరాస్వామి, కొత్వాల రాజయ్య, చెలపల్లి సదయ్య, ఈదునూరి కిరణ్, తమ్మనేని కుమార్ తదితరులున్నారు.

# బండి సంజయ్ అండదండలతో నేతల భూకబ్జాలు

**-తప్పుడు పత్రాలు సృష్టించి తొమ్మిది ఎకరాలు శిఖం భూమి కబ్జా**

**బీజేపీ నాయకులు మర్రి సతీష్‌పై కేసు నమోదు చేయాలి**

**సుడా చైర్మన్ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివిఆర్**




మానకొండూర్, ప్రభాతవార్త :

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్‌కుమార్ అండదండలతో బీజేపీ నేతలు తప్పుడు పత్రాలను సృష్టించి చెరువు శిఖం భూములను కబ్జాలు చేస్తున్నారని సుడా చైర్మన్ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు ఆరోపించారు. ఆదివారం మాన కొండూర్ మండల కేంద్రంలోని జీవి రామకృషా రావు నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో జివి రామకృష్ణారావు మాట్లాడుతూ బీజేపీ జిల్లా యువమోర్చా అధ్యక్షుడు మర్రి సతీష్ కుటుంబ సభ్యులు బండి సంజయ్ అండతో మానకొండూర్ గ్రామచెరువు 500ఏళ్ల చరిత్ర కలిగిందని, చెరువు శిఖం భూమిలో సర్వేనెంబర్ 1274లో తొమ్మిది ఎకరాలు తప్పుడు పత్రాలను సృష్టించి భూకబ్జా ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. చెరువు శిఖం భూములను బీజేపీ నేతలు కబ్జాలు చేస్తూ బీఆర్ఎస్ నాయకులు చేస్తున్నారని ఆరోపించడం పట్ల జివిఆర్ తీవ్రంగా ఖండించారు. ఇదే సర్వేనంబర్ మానకొండూర్ చెరువులో మిషన్ కాకతీయ పథకం ద్వారా పనులు చేపట్టాలని, అలాగే క్రీడా ప్రాంగణానికి ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. ఆభూమిలో కబ్జాలో ఉన్నట్లు, సాగు చేస్తున్నట్లు బీజేపీ నేత మర్రి సతీష్ తప్పుడు పత్రాలను సృష్టించి హైకోర్టులో వేయడంతో విచారణ చేపట్టిన జిల్లా కలెక్టర్ కబ్జాకు గురైన భూమి చెరువు శిఖం భూమి అని నిర్ధారించారు. తప్పుడు పత్రాలను సృష్టించి భూకబ్జాకు పాల్పడుతున్న బీజేపీ నాయకుడు మర్రి సతీష్‌పై వెంటనే కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ నేతలు భూకబ్జాలు చేస్తే ఊరుకునేది ఖబర్దార్ అంటూ హెచ్చరించారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, సర్పంచ్ పృథ్వీరాజ్, బీఆర్ఎస్ నాయకులు పిట్టల మధు, శ్యాంసోన్, నెల్లి మురళి, శాతరాజు యాదగిరి, నెల్లి శంకర్, సందీప్, నాయకులు పాల్గొన్నారు.

## మధ్యప్రదేశ్ ప్రిన్సిపాల్ సెక్రటరీకి ఘన సన్మానం

కోరుట్ల, ప్రభాతవార్త



మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపాల్ సెక్రటరీ పరికిపండ్ల నరహరికి కోరుట్ల పద్మశాలీ సంఘ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. స్థానిక కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. మధ్యప్రదేశ్ నుండి తన స్వగ్రామమైన బసంత్‌నగర్ వెళ్తుండగా కోరుట్లకు చేరుకొని స్థానిక పద్మశాలీలు స్వాగతించి, ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పద్మశాలీ సంఘ అధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్, నాయకులు ఎంబేరి నాగభూషణం, గడ్డం మధు, జిల్లా ధనుంజయ్, ముల్క ప్రసాద్, రాజశేఖర్, రాజగంగాధర్, నవీన్, గంగాధర్, జ్ఞానేశ్వర్, నరేష్, వినయ్, శ్రీనివాస్, ప్రవీణ్, రమేష్, శంకర్, మనోహర్ , ప్రసాద్, రాజగోపాల్, సాయి, రాజు, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత

కథలాపూర్, ప్రభాతవార్త



మండలంలోని భూషణ్‌రావుపేట్ గ్రామానికి చెందిన ఎండి.జరీనాకు రూ. 32వేల విలువగల సీయం రిలీఫ్ ఫండ్ చెక్కు ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు సహకారంతో మంజూరైంది. ఆ చెక్కును రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ చైర్మెన్ లోక బాపురెడ్డి అందజేశారు. ఆయన వెంట ఎంపీటీసీ కొండ ఆంజ నేయులు, రైతు సమితి సభ్యులు బద్దం మహేందర్, గ్రామ శాఖ అధ్యక్షుడు బొప్పరాతి రామకృష్ణ, మాజీ అధ్యక్షుడు జవిడి తిరుపతిరెడ్డి, నాయకులు పురుకుటపు గంగారెడ్డి, పుండ్ర జనార్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## అన్ని కుల సంఘాల సంక్షేమానికి కృషి : ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

**పలు సంఘాలకు నిధుల ప్రొసిడింగ్స్ అందజేత**

కోరుట్ల, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి అన్ని కుల సంఘాల సంక్షేమానికి ఎంతగానో కృషి చేస్తుందని కోరుట్ల ఎమె ్మల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా మండలంలోని పలు కుల సంఘాల అభివృద్ధికి స్థానిక ఎమె ్మల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం రూ. కోటి రూపాయల నిధుల ప్రొసిడింగ్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల సంఘాల అభివృద్ధికై సీడీపీ నిధుల నుండి రూ.కోటి విలువ గల ప్రొసిడింగ్స్ అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు బంధు అధ్యక్షుడు చీటి వెంకట్రావ్, ఎంపీపీ తోట నారాయణ, బీఆర్ఎస్ పట్టణ, మండలాధ్యక్షుడు అన్నం అనీల్, దారిశెట్టి రాజేష్, మున్సిపల్ వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని శ్రీసరస్వతీ శిశుమందిర్‌లో 1998వరకు చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం పట్టణంలోని శివసాయి గార్డెన్స్‌లో ఘనంగా నిర్వహించారు. పదవ తరగతి చదివి 20సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఒక్కచోట చేరిన స్నేహితులు చిన్ననాటి మధుర స్మృతులను, జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. పాఠశాల పూర్వ ప్రధానోపాధ్యాయులు బండారి కమలాకర్ మాట్లాడుతూ శిశుమందిర్‌లో చదివిన విద్యార్థులు క్రమశిక్షణ, దేశభక్తితో పాటూ సమాజానికి ఉపయోగపడే విధంగా అందరికీ ఆదర్శంగా నిలుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తాటికొండ విశాల్, జెల్లి విజయ్, చలిగంటి వినోద్‌కుమార్, మారోజు శ్రీనివాస్, బాస హర్షవర్ధన్, కోల రాజేందర్, రాకేష్, ప్రసన్న, సువర్ణ, లావణ్య, ప్రభ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి కృషి : రాజ్యసభ సభ్యుడు సురేష్‌రెడ్డి

కథలాపూర్, ప్రభాతవార్త



మండలంలోని అంబారిపేట్ గ్రామ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేస్తాని మాజీ స్పీకర్, రాజ్యసభ సభ్యుడు కెఆర్. సురేష్‌రెడ్డి అన్నారు. అంబారి పేట్ గ్రామంలోని రామాలయం, గ్రామ పంచాయితీని సంద ర్శించగా గ్రామ సర్పంచ్ గోపు శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రామానికి చెందిన చీటి విద్యాసాగర్‌రావును పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ప్రకాష్, వార్డు సభ్యులు, కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

# మీ పిల్లల్ని, మీ ఊరి ప్రభుత్వ బడిలోనే చదివించండి

**మీ డబ్బులు మీ దగ్గరే, మీ పిల్లల భవిష్యత్తు మా దగ్గర**

**1నుండి 5వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియంలో విద్యా బోధన**

**ఆయా గ్రామాల్లోని వాట్సప్ గ్రూపుల్లో విద్యాశాఖ వినూత్న ప్రచారం**

చిగురుమామిడి, ప్రభాతవార్త

చిగురు మామిడి మండలంలోని ప్రభుత్వ పాఠశాల ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వ యాజమాన్యాలు వినూత్న పద్ధతిలో ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన వాట్సప్ గ్రూపుల్లో ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల నమోదుపై విస్తృత ప్రచారం కల్పిస్తున్నారు. ఈ విద్యా సంవత్సరం జూన్ నెలతో బడి ఈడు



పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించాలంటూ ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట పేరుతో ఇప్పటికే కార్యక్రమాన్ని మొదలు పెట్టినట్లు మండల విద్యాధికారి కొమ్మెర శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ప్రభుత్వ బడుల్లో చేరిన విద్యార్థులకు అడ్మిషన్ ఫీజు లేదు, రెండు జతల ఉచిత యూనిఫామ్‌లు, ఉచిత పాఠ్య, నోట్ పుస్తకాలు, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, మన ఊరు మన బడి పథకం ద్వారా త్రాగు నీరు, మరుగుదొడ్లు, మూత్ర శాలల సౌకర్యం, అన్ని తరగతి గదుల్లో గ్రీన్ చాక్ బోర్డులు, కూర్చోవటానికి బెంచీలు, ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ, ప్రతి నెల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం, అభ్యాసంలో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు, అనుభవజ్ఞులైన, శిక్షణ పొందిన ఉపాధ్యాయులచే విద్యా బోధన ఉంటుందని ప్రభుత్వ పాఠశాలలు, పాఠశాలల యాజ మాన్య కమిటీలు ప్రచారం చేస్తు కుంటున్నాయి. విద్యా సంవత్సర ఆరంభంలో ఉన్న ప్రచారం విద్యా సంవత్సరం ముగిసే వరకు ఉండాలని, ఉపాధ్యాయుల కొరత లేకుండా ఉంటే బాగుంటుందని, విద్యార్థుల సంఖ్య ప్రకారంగా ఉపాధ్యాయుల సంఖ్య కచ్చితంగా ఉండాలని విద్యాభిమానులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఆయా గ్రామాల గ్రామస్తులు విద్యాశాఖను ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులను కోరుతున్నారు.

## తాటిపల్లి గురుకులంలో అతిథి ఉపాధ్యాయుల నియామకాలు

**తాటిపల్లి గురుకుల విద్యాలయం ప్రిన్సిపల్ శ్రీనివాస్**

మల్యాల,ప్రభాతవార్త :



మాల్యాల మండలం తాటిపల్లి లోని ప్రభుత్వ గురుకుల బాలికల పాఠశాల,కళాశాలలో ఖాళీగా ఉన్న వివిధ సబ్జెక్టులకు సంబం ధించిన పోస్టులకుగాను అతిథి ఉపాధ్యా యుల నియామకం చేపట్టేందుకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తాటిపల్లి గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ పతేవు శ్రీనివాస్ తెలిపారు.తెలుగు, హిందీ, గణితం,ఆంగ్లము,భౌతిక శాస్త్రం,రసాయన శాస్త్రం, వృక్ష శాస్త్రం,జంతు శాస్త్రం ఉపాధ్యాయపోస్టులకు ధరఖాస్తులు కోరుతున్నట్లు ప్రిన్సిపల్ తెలిపారు.ఆసక్తి గల అభ్యర్థులు జూన్ 6వ తేదీలోగా తెలంగాణ రెసిడెన్షియల్ బాలికల విద్యాలయం తాటిపల్లిలో ధరఖాస్తు చేసుకోవాలన్నారు.

## కొండగట్టు ఆలయం వద్ద భక్తుడు మృతి

మల్యాల,ప్రభాతవార్త :

కొండగట్టు అంజన్న ఆలయం అవుట్ పోస్టు సమీపంలో చెప్పులు విడుచు స్థలం వద్ద కమలాపూర్ మండల కేంద్రంకు చెందిన అజ కిష్టయ్య(70) అనే భక్తుడు కుప్పకూలి మృతి చెందిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. వెంటనే అతని బంధువులు అంబులెన్స్‌కు సమాచారం అందించగా అప్పటికే అతను మృతి చెందినట్లు నిర్ధారించారు.సదరు భక్తుడు స్నానమాచరించి గుడిలోకి వెళ్లేందుకు నడుచుకుంటూ వస్తున్న క్రమంలో కుప్ప కూలిపోయినట్లు ఈ మేరకు మల్యాల పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## పద్మశాలి సేవా సంఘ పట్టణ అధ్యక్షుడిగా చౌటపల్లి తిరుపతి నియామకం

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో ఆదివారం జరిగిన పద్మశాలి సేవా సంఘం ఎన్నికలలో పట్టణ అధ్యక్షుడిగా చౌటపల్లి తిరుపతి గెలు పొందారు. అలాగే ఉపాధ్యక్షులుగా ఎనగందుల శంకర్,ప్రధాన కార్యదర్శిగా అందె లక్ష్మణ్,కోశాధికారిగా అంకం లింబాద్రి ఎన్నికల్లో గెలుపొందారు. పట్టణ అధ్యక్షుడిగా నియామకమైన చౌటపల్లి తిరుపతి మాట్లాడుతూ మా ఎన్నికకు కృషి చేసిన సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ,సంఘ అభివృద్ధికై సభ్యులకు అన్ని వేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు.కాగా ఎన్నికైన వారిని పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో అంకం భూమయ్య,గూడూరు రాజయ్య,ధర్మపురి మల్లేషం, అంకం లక్ష్మినారాయణ,కస్తూరి సత్యం,సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనంపై నుండి పడి యువకుడు మృతి


గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం శెకల్ల గ్రామానికి చెందిన ఠాగూర్ సాయి తేజసింగ్(21) శనివారం అతని మిత్రుడి బజాజ్ పల్సర్ బండి మీద రాత్రి శెకల్ల గ్రామం నుండి జగిత్యాలకు వెళ్తుండగా మార్గమధ్యలో రాత్రి 9.30 గంటలకు నల్లగుట్ట శివారులో మూల మలుపు వద్ద పల్సర్ బైక్ పైనుండి ప్రమాదవశాత్తు కింద పడిపోగా తలకు,ఇతర చోట్ల బలమైన గాయాలు అవడంతో చికిత్స నిమిత్తం జగిత్యాలకు తరలిస్తుండగా మార్గమధ్యలో మరణించాడు.అతని బాబాయ్ ఠాకూర్ సుధీర్ సింగ్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై దత్తాద్రి తెలిపారు.

## జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు తాటిపల్లి విద్యార్థి ఎంపిక

మల్యాల,ప్రభాతవార్త :



మల్యాల మండలం తాటిపల్లి జెడ్పి హైస్కూల్‌కు చెందిన విద్యార్థి కొత్తపెల్లి వివేక్ జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపిక అయ్యాడు.ఈనెల 6 నుండి 8 వరకు ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపూర్‌లో జరిగే 13వ మినీ జూనియర్ నేషనల్ సాఫ్ట్ బాల్ ఛాంపియన్‌షిప్ అండర్ 13 విభాగంలో విద్యార్థి వివేక్ ఎంపిక కావడం పట్ల జెడ్పి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కండ్లె గౌతమ్ కృష్ణారావు విద్యార్థిని అభినందించారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు వీరయ్య,సర్పంచ్ బింగి జోష్ణవేణు,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణంలోని పురాణిపేట్ శ్రీ రాజరాజేశ్వర ఉన్నత పాఠశాలలో 1989-90లో 10వ తరగతి విద్యాభ్యాసం చేసిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జగిత్యాలలోని హోటల్ వశిష్ట ఇన్‌లో ఆదివారం నిర్వహించారు.చిన్ననాటి మిత్రులందరు ఒకే వేదికపై కలవడంతో భావోద్వేగానికి గురయ్యారు.యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఆ నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకొని ఆనందంగా గడిపారు.విందు వినోదాల్లో మునిగి తేలారు.ఈ కార్యక్రమం విజయవంతం చేయడం కోసం పాఠశాలలో చదివిన స్థానిక విద్యార్థులైన ఎన్నాకుల శ్రీకాంత్,చిత్రబాను రత్నాకర్,గుడికందుల మహేష్,చౌదారపు రాంకిషన్‌గుప్త,టిఎల్ఎన్ చారి తమవంతు సహాయ సహకారాన్ని అందించగా వారిని తోటి మిత్రులు కొనియాడి అభినందించారు.

## ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి రైతులకు క్షమాపణలు చెప్పాలి

**- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొలుగూరి సదయ్య**

జమ్మికుంట, ప్రభాతవార్త

ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి రైతులకు క్షమాపణ చెప్పాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొలుగూరి సదయ్య డిమాండ్ చేశారు. జమ్మికుంట పట్టణంలోని ఆయన నివాసంలోఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శనివారం నిర్వహించిన రైతు దినోత్సవం సందర్భంగా ఆబాది జమ్మికుంటలో రైతు వేదిక వద్ద రైతులతో మీటింగ్ జరుగుతుండగా, ఆబాది జమ్మికుంటకు చెందిన బుర్ర కుమార్ గౌడ్ అనే రైతు రుణ మాఫీ, అకాల వర్షం నష్టపరిహారం



ఎందుకు ఇవ్వలేదని అని అడిగినందుకు స్థానిక ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి రైతు వేదికలో రైతును పట్టుకొని సిగ్గుందా, నీకు సిగ్గు శరం ఉందా అని బూతు మాటలు అనడం అతని అవివేకానికి నిదర్శనమని అన్నారు. ఆ మాటలను బేషరతుగా ఉపసంహరించుకోవాలని, బుర్ర కుమార్ గౌడ్‌నే కాదు రాష్ట్రంలో ఉన్న రైతులందర్నీ తిట్టినట్లుగానే మేము భావిస్తున్నామని, రైతుకు, రైతులకు క్షమాపణలు చెప్పాలని మొలుగూరి సదయ్య డిమాండ్ చేశారు. క్షమాపణ చెప్పకపోతే కాంగ్రెస్ పార్టీ పక్షాన రైతులకు, బుర్ర కుమార్ గౌడ్ రైతుకు అండగా ఉండి పాడి కౌశిక్ రెడ్డికి వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్వహిస్తామని అన్నారు. కార్యక్రమంలో నాయకులు మొలుగూరి సదయ్య, సలీం పాషా, కసుబోజుల వెంకన్న, సతీష్ రెడ్డి, ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, పొనగంటి రవీందర్, నాగేందర్, వెంచాల శ్రీనివాస్, మైస సురేష్, పుల్ల రవి, మడిపల్లి అశోక్, అక్కినపల్లి మహేందర్, చిలువేరు రాజమౌళి, అమ్మ సంపత్ తదితరులున్నారు.

## కేంద్ర రైల్వే శాఖ మంత్రి రాజీనామా చేయాలి

**సిపిఐ నగర కార్యదర్శి కె.కనకరాజ్**

గోదావరిఖని, ప్రభాతవార్త

ఒడిశాలో జరిగిన మూడు రైళ్ల ఢీకొన్ని సంఘటనలో జరిగిన ప్రాణ నష్టానికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తన పదవికి రాజీనామా చేయాలని సిపిఐ నగర కార్యదర్శి కె.కనక రాజ్ డిమాండ్ చేశారు. రైల్వేలో ప్రమాదాల నివారణకు వేలాది



కోట్ల రూపాయల వ్యయంతో కవచ్ అనే వ్యవస్థను ఏర్పాటు చేసినప్పటికీ ఇంత ఘోర ప్రమాదం జరగడం రైల్వే శాఖ అధికారుల, కేంద్ర ప్రభుత్వ అసమర్థతకు అద్దం పడుతుందని ఆయన అన్నారు. ఈ ప్రమాదంలో చనిపోయిన వారి కుటుంబానికి యాభైలక్షల రూపాయలు చెల్లించాలని, వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

మెటుపల్లి వార్త

# వికలాంగుడికి అండగా నిలిచిన ఎమ్మెల్సీ కవిత

<u>మల్లాపూర్ - ప్రభాతవార్త :</u>

ఆపదలో ఉన్న వికలాంగులకు భారత జాగృతి అధ్య క్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నిరంతరం అండగా నిలుస్తున్నారాని భారత జాగృతి యువజన విభాగం జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గణవేని మల్లేస్‌యాదవ్ తెలిపారు. మల్లాపూర్ మండలంలోని రేగుంట గ్రామానికి చెందిన మండ రమేష్(25)కు ప్రమాదంలో కాలు కొల్పొగా నాణ్యమైన కృత్రిమ కాలు అమర్చుకోనే విషయమై ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, కోరుట్ల ఎమ్మెల్సీ కల్వకుంట్ల విద్యాసాగర్‌రావులను తెలంగాణ జాగృతి యూత్ జిల్లా అధ్యక్షుడు గణవేని మల్లేష్‌యాదవ్ సాయం చేయమని కోరగా స ్పందించిన ఎమ్మెల్సీ కవిత వెంటనే



సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.1లక్ష 25వేలను ఎల్ఒసిని మంజూరు చేయించగా అట్టి ఎల్ఒసి పత్రాన్ని జిల్లా అధ్యక్షుడు గణవేని మల్లేష్‌యాదవ్ స్థానిక నాయకులతో కలిసి ఆదివారం బాధితుడు మండ రమేష్‌కు ఆందజేశారు. ఈమేరకు మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ ఆపదలో ఉన్నామని ఆదుకోమని కోరిన వెంటనే ఎమ్మెల్సీ కవిత ఎప్పుడూ ముందుం టారాని తెలిపారు. ఎల్ఒసి మంజూరు చేసి అండగా నిలిచిన ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావులకు బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుందేళ్ళ నర్స య్య, ఉపసర్పంచ్ మండ మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ భూమరెడ్డి, బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు సురకంటి తిరుపతిరెడ్డి, రైతు సమ్వయ సమితి గ్రామ అధ్యక్షుడు సురకంటి శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

<u>మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :</u>



రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు, ప్రముఖ వైద్యుడు డా.బెజ్జారపు శ్రీనివాస్ పుట్టినరోజును పురస్కరించుకుని పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో పెషెంట్లకు ఆదివారం పండ్లు పంపిణీ చేశారు. అనంతరం అత్యవసర సమయంలో ఉన్న వారికి సాయం అవుతుందనే ఉద్దేశ్యంతో 12 మంది కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ మేరకు పలువురు మాట్లాడుతూ చిన్నతనం నుంచి సామాజిక బాధ్యతలో అనునిత్యం గడుపుతూ ఆధ్యాత్మిక చింతనతో పాటుగా మెట్‌పల్లి పరిసర ప్రాంత ప్రజలకు మెరుగైన కంటి వైద్యలు అందించుకుంటూ, ప్రత్యేక సందర్భాల్లో పేదలకు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించిన గొప్ప సేవామూర్తి అని తెలిపారు. కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడిగా సేవలందిస్తూ ఎంతో మంది అభిమానులను సంపాదించారాని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు ఇల్లెందుల రాజు, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాంప్రసాద్, ఎస్సి సెల్ అధ్యక్షుడు దాసరి నరేష్, నాయకులు కంబ సురేస్, ఎర్దండి లక్ష్మన్, అబ్దుల్ హాఫీజ్, శ్రీధర్, శివ, ప్రసాద్, అబిమానులు, కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టే సత్తా మోడీకే ఉంది

**- సమర్థవంతమైన పాలనతో ప్రపంచ దృష్టిని ఆకర్షించిన ప్రధాని**

**- బిజెపి జాతీయ కార్యదర్శి అరవింద్ మీనన్**

<u>పెద్దపల్లి, ప్రభాతవార్త.</u>

ప్రపంచ ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టే సత్తా మోడీకే ఉందని బిజెపి జాతీయ కార్యదర్శి అరవింద్ మీనన్ అన్నారు. నరేంద్ర మోడి ప్రభుత్వం తొమ్మిదేళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించేందుకు గాను మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా తొలి రోజు జిల్లా కేంద్రంలోని అకేషన్ హోట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమర్థ పాలన, పటిష్ట నాయకత్వం వల్లే భారత దేశం అభివృద్ధిలో పురోగమిస్తోందని, సబ్ కా సాత్ సబ్ కా వికాస్ స్ఫూర్తిగా ప్రధాని నరేంద్ర మోడీ చేపట్టిన సంస్కరణలు అద్భుత ఫలితాలను ఇస్తున్నాయని ఆయన చెప్పారు. 2014కు ముందు దేశంలో స్కాముల ప్రభుత్వం, అవినీతి పాలన చేసిందని, దీని వలన దేశం అన్ని రంగాల్లో వెనుకబాటుకు గురయ్యిందని గుర్తు చేశారు. ఆ తరువాత అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలు ప్రపంచ దృష్టిని ఆకర్షించాయని ఆనందం వ్యక్తం చేశారు. దీంతో ప్రపంచర ఆర్థిక వ్యవస్థను గాడి పెట్టే సత్తా కేవలం నరేంద్ర మోడీకే ఉందనే విషయాన్ని వివిధ దేశాలకు చెందిన ప్రధానులు పేర్కొనడం మోడీ ఘనతగా అభివర్ణించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యవంతులను చేస్తామని అన్నారు. రాష్ట్రంలో అవినీతి పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్ తగిన గుణపాఠం చెబుతామని, రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను ఓడించి అధికారంలోకి వస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలకు చాలా వేగంగా బిఆర్ఎస్ దూరం అవుతోందని అన్నారు. తెలంగాణలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా విఫలం అయ్యిందని, డ్రగ్ మాఫియా రాష్ట్రాన్ని ఏలుతోందని, యువత చెడు మార్గంలో నడుస్తోందని, పరీక్షా పేపర్ల లీకేజీ, పోలీసు పోస్టుల భర్తీ చేయడంలో అలసత్వం, సైబర్ క్రైంలో దేశంలోనే అగ్రస్థానంలో కొనసాగుతోందని



ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతకు ముందు ఒడిశాలో జరిగిన రైలు ప్రమాదంలో మరణించిన మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. సమావేశంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్, రామగుండం మాజీ ఎమ్మెల్యే సొమారపు సత్యనారాయణ, బిజెజి జిల్లా అధ్యక్షుడు రావుల రాజేందర్, జిల్లా ఇన్‌చార్జి రావుల రామ్నాథ్, పార్లమెంటర్ ప్రభారి విష్ణ వర్ధన్ రెడ్డి, నాయకులు గొట్టి ముక్కుల సురేష్, బెజ్జంకి దిలీప్, తంగెడ రాజేశ్వర్ రావు, దాడి సంతోష్, రాజం మహంత, బీమారపు సంపత్ ఎర్రోళ్ల శ్రీకాంత్, పొల్సాని సంపత్ రావు, శీలారపు మధు, ముంజ రాజేందర్, వేణు గౌడ్ తదితరులున్నారు.

## సురక్షాలో పాల్గొన్న ముత్తారం ఎస్ఐ, ప్రజాప్రతినిధులు

<u>ముత్తారం, ప్రభాతవార్త.</u>



తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా మంథని పోలీస్ స్టేషన్‌లో ఆదివారం జరిగిన సురక్షా కార్యక్రమంలో మంథని ఎస్ఐ బేతి రాములు పాల్గొన్నారు. ఆయనతోపాటు ముత్తారం ఎంపిపి జక్కుల ముత్తయ్య, వైస్ ఎంపిపి రవీందర్ రావు, మండల పార్టీ అధ్యక్షులు కిషన్ రెడ్డి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు నూనె కుమార్, ఉప సర్పంచ్ తాత స్వప్నబాలు, రవి తదితరులున్నారు.

## పెద్దపల్లి పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్

**- కమీషనరేట్ పరిధిలో కొత్తగా 167 ఫోర్ వీలర్స్, 386 టూ వీలర్స్ ఏర్పాటు**

<u>పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.</u>

రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సురక్షా దినోత్సవం సందర్భంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని మూడు నియోజక వర్గ కేంద్రాల్లోని పోలీస్ స్టేషన్‌లలో ఓపెన్ హౌస్‌లను ఏర్పాటు చేసి, పోలీసు శాఖ చేసే వివిధ కార్యక్రమాలను అందించే సేవలను



ప్రదర్శించారు. ఈ మేరకు పెద్దపల్లి పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన ఓపెన్ హౌస్‌ను జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్, పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఓపెన్ హౌస్ ఆసాంతం ఆసక్తిగా పరిశీలించిన పని తీరును, వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఓపెన్ హౌస్‌లో ఏర్పాటుచే చేసిన ఆయుధాలు, పాస్ పోర్టు వెరిఫికేషన్, ఫింగర్ ప్రింట్, సైబర్ క్రైమ్, షీ టీం, కమ్యూనికేషన్, ట్రాఫిక్ పోలీస్, బ్లూకాల్ట్, మొదలు స్టాళ్లలో ఏర్పాటు చేసిన సామాగ్రి, ఆయుధాల పని తీరు, అందించే సేవలను ఈ సందర్భంగా డిసిపి వారికి వివరించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో పోలీసులకు ఆధునిక వాహనాలను సమకూరుస్తూ, పెట్రోలింగ్ వ్యవస్థను బలపరిచింది. రామగుండం కమీషనరేట్ పరిధిలోని పోలీసులకు నూతనంగా 167 ఫోర్ వీలర్స్, 386 టూ వీలర్స్, 267 పెట్రోలింగ్ వాహానాలను ప్రభుత్వం సమకూర్చింది. జిల్లాలో 4310 సిసి కెమరాలను ఏర్పాటు చేసి నేరాల నియంత్రణ, మహిళల భద్రత కోసం షీ టీం బృందాలను ఏర్పాటు చేసి, జిల్లా పరిధిలో 942 అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యమ్రంలో డిసిపి వైభవ్ గైక్వాడ్, పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ మమతా రెడ్డి, ఎస్ఐ మహేందర్ యాదవ్, పోలీసు అధికారులు తదితరులున్నారు.

## జడ్పీ చైర్మన్ పరామర్శ

<u>ముత్తారం, ప్రభాతవార్త.</u>



ముత్తారం మండల కేంద్రానికి చెందిన నల్లాల మహేందర్ ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబాన్ని ఆదివారం జడ్పి చైర్మన్ పుట్ట మధూ కర్ పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుని చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్త పరిచి ధైర్యం చెప్పారు.

## పోస్టాఫీస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

<u>మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :</u>

పోస్టాఫీస్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మెట్‌పల్లి పోస్టల్ ఇన్స్‌పెక్టర్ శ్రావణ్‌కుమార్ తెలిపారు. మెట్‌పల్లి మండల పోస్టాఫీస్‌లో ఉచిత ఆధార్ కార్డు అప్‌డేట్ ప్రక్రియను నేటి నుండి ప్రారంభించనున్నట్లు ఆదివారం ఒక ప్రకటలో తెలిపారు. ఈమేరకు మాట్లాడుతూ కొత్తగా ఆధార్‌కార్డు తీసుకోవాలనుకునేవారు, ఆధార్ ఆప్‌డేట్ చేయడానికి ఎలాంటి రుసుము లేకుండా ప్రతిరోజు ఉదయం 9గం.ల నుండి సాయంత్రం 5గం.ల వరకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## వేములకుర్తిలో ఘనంగా ఎస్పి బాలసుబ్రహ్మణ్యం జయంతి వేడుకలు

<u>ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :</u>

ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో గానకోకిల, దివంగత ఎస్పి బాలసుబ్రహ్మణ్యం జయంతి వేడుకలను సినీ నిర్మాత అంకతి భరత్ కుమార్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర ్భంగా ఏర్పాటు చేసిన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నటులు రాధారపు ప్రభాకర్, ఆరె రమేష్, చంద్రారెడ్డి, యామాపూర్ సహకార సంఘం మాజీ ఉపాధ్యక్షుడు గుమ్మల రమేష్, రాధారపు నితిన్, ఆన్నారపు శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# ఊరంతా ఒక్కటయ్యింది... పాలక వర్గం వాటర్ ట్యాంకెక్కింది

పాలకుర్తి, ప్రభాతవార్త.





రాష్ట్ర ప్రభుత్వం మిషన్ భగీరథ నీళ్ల ఇంటింటికి ఇచ్చి ప్రజల దాహార్తి తీరుస్తున్నామని తరుచూ చెప్పడమే కాకుండా దశాబ్ధి ఉత్సవాల్లో కూడా మంచినీటి సరఫరాపైన కూడా ఒక రోజు కేటాయించి సంబురాలకు ఆదేశాలు ఇచ్చిన ఈ సందర్భంలో తమ దాహార్తి తీరడం లేదని మండుటెండలో చేతి పంపుల చుట్టూ తిరగాల్సి వస్తుందని గ్రామస్తులు నిరసనకు దిగిన సంఘటన మండలంలోని బామ్లానాయక్ తండాలో ఆదివారం చోటు చేసుకుంది. బామ్లానాయక్ తండాలో మిషన్ భగీరథ పథకం ద్వారా ఓవర్ హెడ్ ట్యాంక్‌ను నిర్మించారు. ఇక మంచినీటి సమస్యకు ముగింపు వచ్చిందని సంబురపడ్డ జనాలకు ఆశలు అడియాశలు అయ్యాయి. సంవత్సరాలు గడుస్తున్న అధికారులు పైప్‌లైన్ కనెక్షన్ ఇవ్వకపోవడం వల్ల గ్రామంలో తీవ్ర మంచినీటి కటకట ఏర్పడింది. దీంతో సర్పంచ్ రాజు నాయక్ చాలాసార్లు జిల్లా కలెక్టర్, ఇతర అధికారులకు మొర పెట్టుకున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి. అయినా ఫలితం రాలేదు. దీంతో ఆదివారం ఊరంతా ఒక్కటయ్యింది. పాలక వర్గంతో కలిసి సర్పంచ్ రాజు నాయక్ ఉదయం 7గంటల ప్రాంతంలో మంచినీటి ట్యాంక్ ఎక్కి సమస్య పరిష్కరించాలంటూ నిరసనకు దిగారు. దీంతో ఊరూఊరంతా కదిలి వచ్చి ట్యాంక్ వద్ద మండుటెండలో ఆందోళన చేపట్టారు. తొలుత పోలీసులు సర్పంచ్‌కు నచ్చ జెప్పే ప్రయత్నం చేశారు. ట్యాంక్ దిగి రావాలని, తాము అధికారులతో మాట్లాడి సమస్యకు తోడ్పాటు అందిస్తామని పోలీసులు నచ్చజెప్పినప్పటికీ రాజు నాయక్, ఇతర పాలక వర్గం సభ్యులు ససేమిరా అంటూ నిరసన కొనసాగించారు. మధ్యాహ్నం 2, 3 అయ్యేటప్పటికీ కూడా నిరసన కార్యక్రమం అలాగే కొనసాగుతుండటంతో జిల్లా యంత్రాంగంలో కదలిక వచ్చింది. నీటి పారుదల శాఖకు చెందిన ఉన్నతాధికారులు రాజు నాయక్‌ను ఫోన్‌లో సంప్రదించారు. సోమవారం తమ అధికారులు గ్రామానికి వచ్చి అవసరమైన పనులను చేపడుతామని, నీటి పైప్‌లైన్ కనెక్షన్ ఇచ్చి నీటి సరఫరాను అందిస్తామని నచ్చ జెప్పారు. ఈ దశలోనే మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ బామ్లానాయక్ తండాకు చేరుకొని రాజు నాయక్‌కు నచ్చ జెప్పడంతో రాజు నాయక్ తమ నిరసనను విరమించి, ట్యాంక్ దిగి వచ్చారు.

# 26 ఏళ్ల తరువాత పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ముస్తాబాద్, ప్రభాతవార్త.



ముస్తాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1996-97 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదివిన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం రోజున ఘనంగా నిర్వహించారు. 26 సంవత్సరాల తరువాత ఒకే వేదికపై కలుసుకొని వారికి విద్యా బోధనలు నేర్పిన గురువులతో కలిసి విద్యార్థులు అప్పటి తీపి జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ ఆత్మీయంగా పలకరించుకున్నారు. ఆయా వృత్తులలో స్థిర పడిన పూర్వ విద్యార్థులు తమ గత స్మృతులను గుర్తు చేసుకుంటూ తమ వయస్సును మరిచి నృత్యాలు చేస్తూ ఆట లాడుతూ కోలాటం ఆడుతూ పాటలు పాడుతూ సంబురాలు చేసుకున్నారు. తాను చదువుకున్న పాఠశాలలో కలిసి తిరిగి పూర్వ అనుభవాలను స్మరించుకున్నారు. తమ కుటుంబ నేపథ్యాలను, కష్ట సుఖాలను ఒకరికొకరు పంచుకున్నారు. పూర్వ విద్యార్థులతో ఆరోగ్యపరంగా ఇబ్బందులలో ఉన్న పేదరికంలో ఉన్న వారికి సహాయ, సహకారాలను అందించాలని, కష్ట సమయంలో ఆదుకోవాలని ఈ సందర్భంగా అంతా కలిసి తీర్మానించుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థాయిలో గౌరవం పొందినప్పుడే పూర్తి గుర్తింపు లభిస్తుందని, విద్యార్థుల ఉన్నత స్థితిగతులను తెలుపుతుంటే చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. తదుపరి విద్యార్థులంతా కలిసి గురువులను శాలువాలతో సన్మానించి, మెమోంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అబ్రమేని దేవేందర్, కరెడ్ల యాదగిరి బాల్ నర్సు, రాజు, శంకర్, మహేష్, అమృత్ రావు, మంజుల, జ్యోతి తదితరులున్నారు.

## నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ...

పాలకుర్తి, ప్రభాతవార్త.



నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ పాలకుర్తి మండలంలోని బసంతనగర్ జిల్లా పరిషత్ పాఠశాలలో పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఆదివారం జరిగింది. జడి ౨ స్కూల్‌లో 2000-01వ విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు 23 సంవత్సరాల తరువాత ఒక్కచోటకు చేరారు. జిల్లా నలుమూలలే కాకుండా సూదర ప్రాంతాల్లో స్థిర పడ్డ అలనాటి విద్యార్థినీ, విద్యార్థులు పిల్లా పాపలు, కుటుంబ సభ్యులతో కలిసి తాము చదువుకున్న పాఠశాలకు చేరుకున్నారు. తమ పిల్లలకు, కుటుంబ సభ్యులకు తాము చదువుకున్న తరగతి గదులను, ఆట పాటలు ఆడిన ప్రదేశాలను, ఉపాధ్యాయులచేత దెబ్బలు తిన్న జ్ఞాపకాలను, పాఠశాల క్రీడోత్సవాల్లో సాధించిన బహుమతుల జ్ఞాపకాలను తమ వారికి నెమరు వేసుకున్నారు. కార్యక్రమానికి హాజరైన అప్పటి ఉపాధ్యాయులతో తమ అప్పటి గుర్తులను, జ్ఞాపకాలను పంచుకున్నారు. మార్కులు తక్కువ వచ్చినప్పుడు ఉపాధ్యాయులు మందలించి పెట్టిన వాతలను వారితో పంచుకున్నారు. కుటుంబ సభ్యులను బోధించిన ఉపాధ్యాయులకు పరిచయం చేశారు. అనంతరం తాము ఈ స్థితికి రావడానికి కారకులైన ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులను పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించారు. అనంతరం మరోసారి పాఠశాల ప్రాంగణమంతా కలియతిరుగుతూ పొద్దు పోయే వరకు ఆట పాటలతో సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి, రవీందర్, నర్సింగం, కుమారస్వామి పాల్గొన్నారు.

## ఘనంగా కౌన్సెలర్ అమ్రేష్ జన్మదిన వేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి పట్టణంలోని బస్టాండ్ కూడలి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద పెద్దపల్లి మున్సిపల్ కౌన్సెలర్ అమ్రేష్ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసిన అనంతరం ఈ సందర్భంగా మాజీ విజిలెన్స్ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కౌన్సెల్ మెంబర్ కొంకటి లింగమూర్తి మాట్లాడుతూ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, అదేవిధంగా మరెన్నో ఉన్నత పదవులు చేపట్టి పెద్దపల్లి నియోజక వర్గ ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించాలని అన్నారు. బర్త్ డే కేక్‌ను కేట్ చేసి స్వీట్లు పంచి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అప్పన్నపేట సింగల్ విండో మాజీ చైర్మన్ బూర్ల ధనుంజయ, కొంకటి శివ సాయి, కొంకటి నరేష్, సాతూరి రాజేశం, అగ్గిమల్ల కౌశిక్, కాంపల్లి రవి తదితరులున్నారు.




## తిరగబడుతున్న అధికార పార్టీ నాయకులు

### -స్వపక్షంలోనే విపక్షం

వీర్నపల్లి, ప్రభాతవార్త:



అధికార పార్టీలో దశాబ్ధి ఉత్సవాల రగడ కార్యకర్తలకు పాకుతుంది. ఫలితంగా అంతర్గత విభేదాలతో వర్గపోరుకు దారి తీస్తుంది. బహిరంగంగానే స్వంత పార్టీలో కీలకంగా వ్యవహరిస్తున్న నాయకులు, ప్రజాప్రతినిధులతో వాగ్వదానికి తెర తీస్తుంది. ప్రతిపక్షాల నాయకులు అలాంటి వారితో సంప్రదింపులు జరుపుతుండడంతో అధికార పార్టీకి చుక్కెదురు అవుతుందన్న ఆరోపణలు ఉన్నాయి. ఇదే బాటలో మిగితా వారు వెళితే భారాసకు మండలంలో పెద్ద దెబ్బ పడనుంది. ఇటివల వీర్నపల్లి మండల కేంద్రంలోని రైతు వేధికలో ప్రభుత్వం ఆధ్వర్యంలో రైతు దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి రైబస సభ్యులు, అన్నదాతలకు సమాచారం లేదని పార్టీకి గతంలో ఉమ్మడి ఎల్లారెడ్డిపేట భారాస యువజన అధ్యక్షుడుగా పనిచేసిన మాచర్ల హరీష్ ధ్వజమెత్తారు. రైబస ఏర్పాటులో కీలకంగా పనిచేసిన తనను ఉద్దేశ్యపూర్వకంగా దూరం పెడుతున్నారని ఆవేదన చెందారు. ప్రస్తుతం రైతు సంక్షేమ సంఘం మండలాధ్యక్షుని హోదాలో సమాచారం ఇవ్వకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానికంగా ఉన్న మండల నాయకుల ఇలాంటి చర్యలు కార్యకర్తలు పార్టీకి దూరం అయ్యే అవకాశం ఉందన్నారు. దీంతో పార్టీకి ఆదరణ కరువై దెబ్బతినే అవకాం ఉందన్నారు. రైతు రుణమాఫీ చెయ్యకుండా, ధాన్యం తరలించకుండా వేడుకలు జరపడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. దీనిపై మంత్రి కేటీఆర్‌కు ఫిర్యాదు చేసిన్నట్లు తెలిపారు.

## రైతు దినోత్సవాన్ని విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు

### మంథని ఏవో అనూష

మంథని - ప్రభాతవార్త

తెలంగాణ అవిర్భావ దశాబ్ది వేడుకల్లో భాగంగా రైతు దినోత్సవాన్ని వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించగా మండలంలోని రైతులు ఉత్సాహంగా పాల్గొని ఘనవిజయం చేసినందుకు వ్యవసాయశాఖ పక్షాన మంథని వ్యవసాయశాఖ అదికారిణి పి. అనూష కృతజ్ఞతలు తెలిపారు. మంథని మండలంలోని ఎక్లాస్‌పూర్, సూరయ్యపల్లి, పుట్టపాక, నాగారం, గుంజపడుగు, నాగెపల్లి రైతువేదికల్లో నిర్వహించిన రైతుదినోత్సవ వేడుకల్లో మండలంలోని అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొని విజయవంతం చేశారని ఆమె తెలిపారు. రైతుదినోత్సవం ద్వార రైతులకు మరింత అవగాహన కల్పించామన్నారు.

## సుల్తానాబాద్ చెరువులో మహిళ మృతదేహం లభ్యం

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



చెరువులో మహిళ మృతదేహం బయటపడిన సంఘటన సుల్తానాబాద్‌లో ఆదివారం ఉదయం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే బంధువుల కథనం ప్రకారం మృతురాలు రేణుక (40) రజక కులానికి చెందినదిగా గుర్తించారు. రెండు నెలల క్రితం ఆమె భర్త చనిపోవడంతో ఆమె ఆరోగ్య పరిస్థితి బాగా లేకపోవడంతో మనస్థాపానికి గురై చెరువులో పడి చనిపోయినట్లు ఉందని తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విజయేందర్ తెలిపారు.

# విద్యార్థులకు.. సర్టిఫికేట్ల కష్టాలు

- రోజంతా విద్యార్థుల పడిగాపులు
- మండే ఎండలతో ఆఫీస్ చుట్టూ ప్రదిక్షిణలు
- 200 వందల వరకు సర్టిఫికేట్ల పెండింగ్‌లు
- తహసీల్ కార్యాలయంలో అందుబాటులో లేని అధికారులు
- ధరణి సమస్యలు సైతం పెండింగ్
- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి స్పందించాలంటున్న స్థానికులు





**కోనరావుపేట,ప్రభాతవార్త:** విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో ఆయా తరగతుల ప్రవేశం కోసం అవసరమయ్యే సర్టిఫికేట్ల కోసం స్టూడెంట్లకు అష్ట కష్టాలు తప్పడం లేదు. ఒక్క పక్క మండుతున్న ఎండలతో తహసీల్దార్ కార్యాలయంకు వెళ్లితే అధికారులు అందుబాటులో లేకపోవడంతో నిత్యం ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొంది. కోనరావుపేట మండలం తహసీల్దార్ కార్యాలయం పరిధిలో 28 గ్రామాలుండగా, ఆ గ్రామాల నుంచి మండల కేంద్రానికి సరైనా రవాణా మార్గం లేకపోవడం, బస్సు సౌకర్యం పూర్తిగా లేదు. దీంతో ఏదో కష్టపడి కార్యాలయానికి వస్తే, సర్టిఫికేట్లు పొందేందుకు అధికారులు కొర్రీలు పెడుతున్నారు. శనివారం తహసీల్దార్ కార్యాలయానికి మధ్యహాన్నం వెళ్లగా తహసీల్దార్ డబుల్ బెడ్‌రూం సర్వే పై వెళ్లగా, ఇద్దరు ఆర్ఐలు, ఒక వీఆర్ఏ, మాత్రమే ఆఫీస్‌లు విధులు నిర్వహిస్తున్నారు. మిగితా అధికారులు, సిబ్బంది ఆయా పనులు మీద బయటకు వెళ్లారు. ఇలా ఎవరు మండల ప్రజలకు అందుబాటులో లేకపోవడంతో స్థానికులు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. దీంతో రోజుల తరబడి స్టూడెంట్లు సర్టిఫికేట్ల కోసం కార్యాలయం చుట్టూ ప్రదిక్షిణలు చేసే పరిస్థితి నెలకొంది. ఈ విద్యా సంవత్సరానికి స్టూడెంట్లకు క్యాస్ట్, ఇన్‌కం,లోకల్, ఓబీసీలతో పాటు ఇతర సర్టిఫికేట్లు పొందేందుకు నానా తంటాలు పడుతున్నారు. అదేవిధంగా తెలంగాణ ప్రభుత్వం గొల్ల కుర్మలకు సబ్సిడి పై పంపిణీ చేసే గొర్రెల పంపిణికి కావాల్సిన కులం సర్టిఫికేట్లు జారీ చేయడంలో కూడా అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారు. వారు కూడా సర్టిఫికేట్లు పొందేందుకు వారాల తరబడి కార్యాలయం చుట్టూ తిరిగే పరిస్థితి నెలకొంది. వీటితో పాటుగా దరణీ సమస్యలు, రిజిస్ట్రేషన్‌లకు సంబంధించిన సమ్యలు కూడా పెండింగ్‌లో ఉండడంతో మండల ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఇటీవల బదిలీ పై వచ్చిన తహసీల్దార్ రవికాంత్ సర్టిఫికేట్ల జారీ చేయడంతో పాటు, ధరణి సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాడని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. పని చేసే సమయంలోనే విశ్రాంతి గదిలోనే విశ్రాంతి, తీసకుంటున్నాడనీ, ప్రజా సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహించడంతోపాటు ఆయా అవసరాల కోసం వచ్చే ప్రజలకు లేనిపోని నిబంధనలు పెడుతున్నారని ఆరోపిస్తున్నారు. సర్టిఫికేట్ల సెక్షన్ చూసే ఆపరేటర్ సెలవు పై వెళ్లిన, అతని స్థానంలో ఇంకొకరికి బాధ్యతలు ఇవ్వకపోవడంతో, ఆఫీస్‌లో 200 వందల వరకు సర్టిఫికేట్లు పెండింగ్‌లో ఉన్నాయని తెలిసింది. ఆఫీస్‌కు పోతే సమస్యలు పరిష్కరించడం కావడం లేదని మండల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కేవలం ప్రజల కోసమే నిబంధనలు చూడడం, అధికారులు చేసే పనిలో నిబంధనలు ఎందుకు ఉన్నతాధికారులు చూడడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సర్టిఫికేట్లతో పాటు ఆయా అవసరాల కోసం వెళ్లితే సమస్యలు పరిష్కరించేలా ఉన్నతాధికారుల చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

**సర్టిఫికేట్లు పెండింగ్ లేకుండా చూస్తాం.. రవికాంత్, తహసీల్దార్ కోనరావుపేట**

స్టూండెట్ల సర్టిఫికేట్లు పెండింగ్ లేకుండా చూస్తాం. ఎప్పటికప్పుడు సర్టిఫికేట్ల జారీ చేస్తున్నాం. కేవలం శనివారం మాత్రమే పెండింగ్ ఉన్నాయి. ధరణి సమస్యలు పరిష్కరించడంలో నిబంధనల ప్రకారం చేస్తాం. సిబ్బంది కొరత కొంత ఉండడం, అదేవిధంగా డబుల్ బెడ్ రూంల సర్వేతో పాటు ఇతర పనులతో బీజీగా ఉండడం జరుగుతుంది. ఎవరికి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తాం.

# రామగుండంను అన్ని రకాల అభివృద్ధి చేశాం

- ఎమ్మెల్యే కోరుకంటి చందర్ - 13వ డివిజన్‌లో దశాబ్ధి ప్రగతి యాత్ర



**గోదావరిఖని, ప్రభాతవార్త:** తాను ఎమ్మెల్యేగా గెలిచాక రామగుండంను అన్ని రకాల అభివృద్ధి చేశామని నియోజక వర్గ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం రామగుండం దశాబ్ధి ప్రగతి యాత్రను 13వ డివిజన్‌లో చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కెసిఆర్ సకాల వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి ప్రతి ఇంటికి సంక్షేమం, ప్రతి ముకంలో ఆనందం నింపుతూ దేశం మెచ్చే సిఎంగా కీర్తించబడుతున్నారని అన్నారు. 9 ఏళ్ల కాలంలోనే సిఎం కెసిఆర్ నేతృత్వంలో గొప్పగా అభివృద్ధి సాధించామని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా పేద ప్రజల సంక్షేమానికి పెద్ద పీట వేస్తోన్నారని, పేదలకు సంక్షేమ పథకాలను అందిస్తూ వారి కళ్లల్లో ఆనందం నింపుతున్నారని అన్నారు. సిఎం కెసిఆర్ ఆశీస్సులతో మంత్రులు కెటిఆర్, కొప్పుల ఈశ్వర్ సహకారంతో రామగుండంకు మెడికల్ కాలేజీ తీసుకు వచ్చానని అన్నారు. రామగుండం ప్రాంతం నుంచి రిజిస్ట్రేషన్ కోసం 30 కిలోమీటర్లు పెద్దపల్లికి వెళ్లి ఇబ్బందులు పడుతున్నారని రామగుండంకు సబ్ రిజిస్టర్ కార్యాలయం మంజూరు చేయించానని అన్నారు. సివిల్ కేసుల్లో కక్షిదారులు పెద్దపల్లి కోర్టుకు వెళ్లి ఇబ్బందులు పడకుండా గోదావరిఖనిలో సివిల్ సీనియర్ జడ్జి కోర్టు ఏర్పాటు చేయించామని చెప్పారు. 13వ డివిజన్‌లో 2కోట్ల 50లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని, 320 మందికి ఆసరా ఫెన్షన్లు ఇప్పించామని, 33 మందికి కల్యాణ లక్ష్మి పథకం, సిఎం సహాయ నిధి ద్వారా 23 మందికి 11లక్షల రూపాయల చెక్కులను అందించామని తెలిపారు. ఎల్ఓసి ద్వారా 8లక్షలు, బిఆర్ఎస్ కార్యకర్త ప్రమాదంలో మరణిస్తే పార్టీ ద్వారా 2లక్షల ప్రమాద బీమా చెక్కును అందించామని అన్నారు. సకల జనుల సంక్షేమం కోసం అహర్నిషలు కృషి చేస్తున్న సిఎం కెసిఆర్‌ను, బిఆర్ఎస్ పార్టీని మళ్లీ ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో రామగుండం మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్లు రాకం లతా దామోదర్, పాముకుంట్ల భాస్కర్, బిఆర్ఎస్ నాయకులు తోడేటి శంకర్ గౌడ్, కాల్వ శ్రీనివాస్, అచ్చ వేణు, చెలుకలపల్లి శ్రీనివాస్, బొడ్డు రవీందర్, పర్లపల్లి రవి, నారాయణదాసు మారుతి, మాదాసు రామ్మూర్తి, ఇనుముల సత్యం, జెవి రాజు తదితరులున్నారు.

## అమెరికాలో రాహుల్ గాంధీతో జువ్వాడి నిఖిల్

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** భారత కాలమానం ప్రకారం నిన్న అమెరికాలోని న్యూయార్క్ నగరంలో ఏర్పాటు చేసిన ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ యుఎస్ఏ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీతోపాటు అమెరికా పర్యటనలో ఉన్న కరీంనగర్ మాజీ పార్లమెంట్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జువ్వాడి నిఖిల్ చక్రవర్తి హాజరై రాహుల్ గాంధీని కలిసి పుష్ప గుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ, నిఖిల్ చక్రవర్తిని ఆప్యాయంగా పలకరిస్తూ తానే స్వయంగా ఫోటో దిగడం జరిగింది. రాహుల్ గాంధీతోపాటు ఈ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మధు యాష్కి, పొన్నాల లక్ష్మయ్య, ఇతర ముఖ్య నాయకులను నిఖిల్ చక్రవర్తి కలిసి, రాష్ట్ర, జిల్లా రాజకీయాల గురించి చర్చించడం జరిగింది. అమెరికా పర్యటనలో ఉన్నప్పటికీ జిల్లా రాజకీయాలపై దృష్టి సారించిన నిఖిల్ చక్రవర్తిని రేవంత్‌రెడ్డి అభినందించడం జరిగింది.



## సింగరేణి సంబురాల వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్ వి కె శ్రీనివాస్



**రామగిరి-ప్రభాతవార్త:** సింగరేణి సంబురాల వేడుకలను విజయవంతం చేయాలని డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్ వి కె శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం జరుపుకుంటున్న సింగరేణి సంబురాల కోసం స్థానిక సెంటినరి కాలని రాణిరుద్రమదేవి క్రీడాప్రాంగణం నందు జరుగుతున్న ఏర్పాట్లను ఆదివారం రోజున జిఎంలు ఎ.మనోహర్,కె.వెంకటేశ్వర్లు,చింతల శ్రీనివాస్ తోపాటు పరిశీలించారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంబురాల వేడుకలను సింగరేణి కార్మికులు వారి కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు. అందుకు తగిన ఏర్పాట్లను సంబంధిత అదికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజీఎం జి.రఘుపతి,ఏరియా రక్షణ అధికారి సిహెచ్.వెంకటరమణ, ఏరియా సర్వే అధికారి జైనుల బుద్దిన్,పర్సనల్ డీజిఎం విలాస్ శ్రీనివాస్ పోద్దార్,ఐఈడి డీజీఎం కె.చంద్రశేఖర్,సివిల్ డిజీఎం పద్మరాజు,సీనియర్ సెక్యూరిటి ఆఫీసర్ ఈ.లక్ష్మీ నారాయణ,ఎస్టేట్ అధికారి కే.ఐలయ్య ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సి5 క్యాంపును అడ్డుకున్న లద్నాపూర్ సింగరేణి భూనిర్వాసితులు




**రామగిరి-ప్రభాతవార్త:** సింగరేణి పనులను సి5 క్యాంపును అడ్డుకున్న లద్నాపూర్ సింగరేణి భూనిర్వాసితులు. గ్రామంలో ఇంకా 283 మందికి ఆర్అండ్ఆర్ ప్యాకేజి ఇవ్వకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న సింగరేణి అధికారుల చర్యలకు నిరసనగా సింగరేణి పనులను మరియు సి5 క్యాంపును అడ్డుకోవడం జరిగిందని లద్నాపూర్ సింగరేణి భూనిర్వాసితులు తెలిపారు. ఈ సంధర్భంగా లద్నాపూర్ సింగరేణి భూనిర్వాసితులు మాట్లాడుతూ 283 మందికి ఆర్అండ్ఆర్ ప్యాకేజి వెంటనే ఇవ్వకపోతే సింగరేణిలో పనులు నడవనివ్వమని న్యాయంగా మాకు రావాల్సిన ఆర్అండ్ఆర్ ప్యాకేజి గ్రామంలో ఆధార్ కార్డు,రేషన్ కార్డు,ఓటర్ ఐడికార్డు అన్ని ఆధారాలు కలిగి ఉన్నవారి ఇంటికి నష్టపరిహారం ఇచ్చి తమకు న్యాయపరంగా రావాల్సిన ప్యాకేజి ఇవ్వడంలో ఇబ్బంది పెడుతున్న సింగరేణిని వదిలిపెట్టే ప్రసక్తి లేదని అన్నారు. ఎమ్మార్వో,ఆర్డీఓ గారు 283 మందిని అర్హులుగా కలెక్టర్ గారికి పంపిస్తే కలెక్టర్ గారికి సింగరేణి అధికారులు తప్పుడు సమాచారం ఇస్తూ ప్యాకేజిని కాలయాపనం చేస్తున్నారని అందుకే సింగరేణి వైఖరిని నిరసిస్తు అడ్డుకున్నామని తెలిపారు. ఈ క్రమంలోనే ఆదివారం రోజున ధర్నాచేసి సింగరేణి ఉత్పత్తిని అడ్డుకోవడం జరిగిందన్నారు. అధేవిధంగా వారికి న్యాయమైన 283 మందికి ప్యాకేజి ఇచ్చేంతవరకు ఎట్టిపరిస్థితుల్లో సింగరేణిలో ఉత్పత్తిని నడిపించే ప్రసక్తే లేదని ఎంతటి త్యాగాలకైనా వెనుకాడబోమని గతంలో ఎన్నో పోరాటాలు చేశామని మళ్ళీ పోరాటం చేయడానికి సిద్దంగా ఉన్నామని పేర్కొన్నారు. అనంతరం ప్రాజెక్టు మేనేజర్ వచ్చి రెండు రోజుల్లో సింగరేణి అధికారులతో మీటింగ్ ఏర్పాటు చేసి ఇట్టి సమస్యను ప్రత్యేకంగా చర్చిస్తామని సర్ది చెప్పడంతో నిరసన కార్యక్రమాన్ని విరమించుకున్నాట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లద్నాపూర్ భూనిర్వాసితులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు తాటిపల్లి విద్యార్థి ఎంపిక

**మల్యాల,ప్రభాతవార్త :** మల్యాల మండలం తాటిపల్లి జెడ్పి హైస్కూల్‌కు చెందిన విద్యార్థి కొత్తపెల్లి వివేక్ జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపిక అయ్యాడు. ఈనెల 6 నుండి 8 వరకు ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపూర్‌లో జరిగే 13వ మినీ జూనియర్ నేషనల్ సాఫ్ట్ బాల్ ఛాంపియన్షిప్ అండర్ 13 విభాగంలో విద్యార్థి వివేక్ ఎంపిక కావడం పట్ల జెడ్పి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కండ్లే గౌతమ్ కృష్ణారావు విద్యార్థిని అభినందించారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు వీరయ్య, సర్పంచ్ బింగి జోష్ణవేణు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# రైతు ఉత్సవాలు సరే, పంట నష్టం పైసలు ఎప్పుడు..?



**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రం దశాబ్ది ఉత్సవాలలో భాగంగా రైతు ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుపుకుంటున్నారు కానీ రైతులను రాష్ట్ర ప్రభుత్వం మర్చిపోతున్నదని మండల రైతులు ఆవేదన చెందుతున్నారు. గత రెండు నెలల క్రితం అకాల వర్షంతో మండలంలోని ఆయా గ్రామాలలో ఉన్న రైతులు పండించిన మొక్కజొన్న వారి మామిడి వివిధ రకాల వంటలు చేతికందే సమయంలో వడగళ్ల వర్షంతో నేలపాలైంది అదే సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కేవలం మొక్కజొన్న పంటకే ఎకరాన 10,000 నష్టపరిహారం అందిస్తామని అప్పటికప్పుడు వ్యవసాయ సిబ్బందిని మండలంలోని ఆయా గ్రామాలలో సర్వే చేయించి మర్చిపోయారని రైతులు అంటున్నారు. ఇప్పటివరకు కూడా పంట నష్టం ఇచ్చిన లేవని రైతులంటున్నారు. ఇప్పటివరకు కూడా పంట నష్టం ఇచ్చిన దాఖలాలు లేవని రైతులంటున్నారు. రైతు ఉత్సవాలు చేసే బదులు నష్టపోయిన పంటలకు ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం వివిధ రకాల పంటలు నష్టపోయిన రైతులకు ఇస్తే బాగుంటుందని అంటున్నారు. రైతును విస్మరించి రైతు దినోత్సవం జరుపుకోవడం ఎంతవరకు సమంజసం అని మండల ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా సర్వే చేయించిన ప్రకారం రైతులకు నష్టపరిహారం అందించే విధంగా మండలంలోని అధికారులు రాజకీయ నాయకులు కల్పించుకొని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి త్వరితగతిన రైతులకు పంట నష్టం సంబంధించిన రూపాయలను ఇవ్వాలని మండల రైతులు కోరుతున్నారు.



**మీర్జంపేట ఎంపీటీసీ గూడెపు జనార్ధన్ రెడ్డి**

దశాబ్ది ఉత్సవాల పేరు చెప్పి రాష్ట్ర ప్రజల ధనాన్ని దుర్వినియోగపరుస్తున్నారన్నారు. ఈ ఉత్సవాల పేరిట బిఆర్ఎస్ పార్టీ గొప్పలు చెప్పుకోవడంతో సరిపోతుంది. ఉత్సవాలకు అయ్యే ఖర్చు అకాల వర్షాలతో నేలరాలిన వివిధ పంటలకు నష్టపోయిన రైతులకు ఎకరాకు 10,000 ఇస్తానన్న రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలన్నారు మీర్జంపేట ఎంపీటీసీ గూడెపు జనార్ధన్ రెడ్డి.

# శాంతి భద్రతల పరిరక్షణలో అద్భుతమైన ఫలితాలు సాధించిన తెలంగాణ పోలీస్

**- పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్**

**- రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల్లో భాగంగా సురక్షా దినోత్సవం**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణలో అనుమానాలను పటాపంచలు చేస్తూ అద్భుత ఫలితాలను తెలంగాణ పోలీసులు సాధించారని జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. ఆదివారం రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో సురక్షా దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి ప్రారంభించిన పోలీస్ ర్యాలీని జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్, కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, డిసిపి వైభవ్‌గైక్వాడ్‌లు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ మాట్లాడుతూ పోలీసు శాఖ పరిధిలో గతంలో ఉన్న పరిస్థితులకు, నేడు ఉన్న పరిస్థితులకు పొంతన లేదని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు అద్భుత విజయం సాధించారని ఆయన ప్రశంసించారు. గతంలో నక్సలైట్ల సమస్య అధికంగా ఉండేదని, 10 మంది సామాన్యులను రక్షించడం కోసం 100 మంది నక్సలైట్లను వదిలి పెట్టాల్సిన పరిస్థితులు, దుబ్బల పాడు ప్రాంతంలో జరిగిన బాంబు దాడులలో నడుచుకుంటూ వెళ్లిన పోలీసులు సైతం మరణించారని చెబుతూ అప్పటి విపత్కర పరిస్థితులను గుర్తు చేశారు. ప్రజల రక్షణ కోసం పని చేసే పోలీసు వ్యవస్థకు గత ప్రభుత్వాల నుంచి అంతగా సహకారం అందలేదని, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తరువాత శాంతి భద్రతల పరిరక్షణ మొదటి ప్రాధాన్యతగా గుర్తించిన ప్రభుత్వం పోలీసులకు వాహనాలు, మౌళిక సదుపాయాలు, ఆధునిక సాంకేతికతను అందిస్తూ బలోపేతం చేసిందని జడ్పీ చైర్మన్ తెలిపారు. కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నేడు పోలీసు శాఖ అందిస్తున్న విశిష్ట సేవలను గుర్తు చేసుకుంటూ సురక్షా దినోత్సవం నిర్వహించుకుంటున్నామని అన్నారు. ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో శాంతి భద్రతలు బీభత్సంగా ఉండేవని, అటవీ ప్రాంతాలలో ప్రయాణించడం అత్యంత ప్రమాదకరంగా ఉండేదని, ప్రపంచంలో ఎక్కడైనా అభివృద్ధి జరగాలంటే శాంతి భద్రతలు చాలా కీలకమని, మంచి శాంతి భద్రతలు ఉంటే పెట్టుబడులు వస్తాయని, ఇది తెలంగాణలో సాధ్యమైందని అన్నారు. అనంతరం డిసిపి వైభవ్ గైక్వాడ్ మాట్లాడారు. తదనంతరం జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాలు, సాధించిన ప్రగతి, ప్రజలకు అందించిన వివిధ సేవలను వివరిస్తూ కరపత్రాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, ఏసిపి మహేష్, సిఐ ప్రదీప్, ఎస్ఐ మహేందర్ యాదవ్, పోలీసు అధికారులు తదితరులున్నారు.

# మంథని పోలీసుస్టేషన్‌లో ఘనంగా సురక్ష దినోత్సవ వేడుకలు

**- పోలీసుల సేవలను వివరించిన సిఐ సతీష్**




**మంథని - ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మూడవరోజు ఆదివారం మంథని పోలీసుస్టేషన్‌లో సురక్ష దినోత్సవ వేడుకలను సిఐ సతీష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంథని డివిజన్ పరిధిలోని మంథని, ముత్తారం, రామగిరి, కమాన్‌పూర్ మండలాలకు చెందిన ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, ఈ సురక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారికి ఓపెన్ హౌజ్ కార్యక్రమం ద్వారా పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించే పలు కార్యక్రమాలు సేవల గురించి వివరించారు. ఈ సందర్భంగా సిఐ సతీష్ మాట్లాడుతూ తెలంగాణ రాకముందు తెలంగాణ వచ్చిన తరువాత పోలీసుల సేవలను వివరించారు. పోలీసుశాఖలో కేవలం శాంతిభద్రతలతో పాటు కమ్యూనికేషన్, ట్రాఫిక్ పోలీసు, బ్లూకార్ట్స్, షీటీం సైబర్ క్రైం, ఫింగర్‌ప్రింట్, పాస్‌పోర్టు వెరిఫికేషన్ గురించి ప్రజాప్రతినిధులకు, విద్యార్థులకు వివరించారు. రామగుండం పోలీసు కమీషనరేట్ పరిధిలో సాధించిన ప్రగతిని ఆయన వివరించారు. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం పెట్రోలింగ్ వ్యవస్థను మరింత బలపరిచే విధంగా కమీషనరేట్ పరిధిలోని పోలీసులకు 167 ఫోర్‌వీల్స్ వాహనాలు, 368 ద్విచక్రవాహనాలు, 267 పెట్రోలింగ్ వాహనాలు సమకూర్చిందన్నారు. అదేవిధంగా పెద్దపల్లి జిల్లా పరిధిలో 4310 సిసి కెమెరాలను ఏర్పాటు చేసి నేరాల నియంత్రణకు, మహిళల భద్రతకోసం షీటీం బృందాలను ఏర్పాటు చేసి జిల్లా పరిధిలో ఆయా పోలీసుస్టేషన్ల పరిధిలో 942 అవగాహన కార్యక్రమాలను నిర్వహించటం జరిగిందన్నారు. సైబర్ నేరాల పట్ల ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేస్తున్నామని దీనిపైన విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. పెద్దపల్లి జిల్లా పరిధిలో 168 సైబర్ కేసులు నమోదు చేసి కోటి 5లక్షల 83వేల 424 సీజ్ చేయటం జరిగిందన్నారు. ప్రజలు సైబర్ నేరాలపైన ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఎవరికి పాస్‌వర్డ్, పిన్‌నంబర్లు, ఓటిపిలు చెప్పవద్దన్నారు. మంథని డివిజన్ పరిధిలో శాంతిభద్రతల విషయంలో పోలీసులు అప్రమత్తంగా ఉన్నారని ప్రజలు పోలీసులకు పూర్తిస్థాయిలో సహాయసహకారాలు అందిస్తున్నారని డయల్ 100ను ఉపయోగించుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఓపెన్ హౌజ్ ద్వారా షీటీం, సైబర్‌నేరాలగురించి, ఆయుధాల వినియోగం మొదలైన వాటిగురించి స్టాల్స్ ఏర్పాటు చేసి విద్యార్థులకు ప్రజాప్రతినిధులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మంథని ఎంపిపి కొండ శంకర్, జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు పూదరి సత్యనారాయణగౌడ్, ఆకుల కిరణ్, నాయకులు శంకర్‌లాల్, నక్క శంకర్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కనవేన శ్రీనివాస్, గుంజపడుగు సర్పంచ్ కుంట రాజు, ఎస్సైలు వెంకటేశ్వర్, బేతి రాములు, షేక్ మస్తాన్, దివ్యతో పాటు డివిజన్‌లోని పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుపై దుర్భాషలాడిన ఎమ్మెల్సీ కౌశిక్

**- సిగ్గులేదా.. శరంలేదా.. కూసో.. కూసో... అంటూ తూలిపోయాడు**






**జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నదే నీళ్లు, నిధులు, ఉద్యోగాల కోసం నీళ్లు వచ్చాయి. బీడు భూములు పచ్చని పొలాలుగా మారిపోయాయి. దీనికి సరిసమానంగా రైతులకు వందలాది మంది సమక్షంలో బూతు మాటలు అవమానాలు, ఛీదరింపులు అడుగడుగున ఎదురవుతున్నాయి. అక్షరాల ఇక్కడ అదే జరిగింది. కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ నియోజకవర్గం జమ్మికుంట మండలం ఆబాది జమ్మికుంట రైతు వేదిక వద్ద రైతు దినోత్సవంలో అంతగా చిక్కులు తెలియని ఆ అమాయక రైతు కడుపులో ఉన్నది ఎల్లబోసుకుంటే సర్కార్ ఏదన్న సాయం సేతదని అకాల వర్షాల వల్ల నష్టపోయిన పంటలకు ఇంత వరకు పరిహారం రాలేదు.. తీసుకున్న రైతుల అప్పులు రద్దు కాలేదు ఎప్పుడు చేస్తరంటూ అంటూ ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతుండగా ఒక్కసారిగా రైతు బూర్ల కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. దీనితో ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి ఒక్కసారిగా కోపోద్రిక్తుడై ఏయ్.. నువ్వు కూర్చో.. ఏయ్ నువ్వు కూర్చో.. అంటూ ఎమ్మెల్సీ హుకుం జారీ చేసారు. అంతటితో ఆ రైతు కుమార్ ఊరుకోక మాకు ఎప్పుడు సహాయం జరుగుద్దో చెప్పమంటూ నిలదీశాడు. ఏయ్.. నీకు ఎన్ని ఎకరాల భూమి ఉంది.. అంటూ ఎమ్మెల్సీ ప్రశ్నించగా అయ్యా.. నాకు మూడు ఎకరాల భూమి ఉంది. నీకు రైతుబంధు వస్తలేదా..? పెన్షన్ వస్తలేదా.. 24గంటల ఉచిత కరెంట్ వస్తలేదా.. అంటూ వందలాది మంది ముందు నీకు సిగ్గులేదా.. శరంలేదా.. అంటూ అందరి ముందు రైతును అవమానించాడు. రైతులంతా గగ్గోలు పెట్టడంతో జై తెలంగాణ అంటూ అక్కడితో సమావేశం ముగిస్తూ బిఆర్ఎస్ శ్రేణులు వెళ్లిపోయారు. దీనితో సమావేశంలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. సిగ్గులేదా.. షరంలేదా.. అంటూ మాట్లాడిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి రేపు రానున్న రోజుల్లో సిగ్గు షరం ఉన్న నాయకులు మాలాంటి బక్కపేద రైతాంగాన్ని ఓట్లు అడగడని బాత గేసి చెబుతున్నామని బుర్ర కుమార్ ప్రభాతవార్తకు కన్నీటి పర్యాంతమవుతూ తన ఆవేదన వ్యక్తం చేసారు.

**తెలంగాణ ప్రభుత్వం బేషరతుగా రాష్ట్ర రైతాంగానికి క్షమాపణలు చెప్పాలి.. బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్**



రాష్ట్రంలో తొమ్మిదిన్నర సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో అన్ని రంగాలు అవినీతి, అక్రమాలతో నిండిపోయిందని, రైతులు పండించిన వరిధాన్యం, మొక్కజొన్న ప్రభుత్వం సకాలంలో కొనలేక కుంటిసాకులు చెబుతుంటే రోడ్లపై రైతులు కన్నీరు మున్నీరుగా విలపిస్తూ బిక్కుబిక్కుమంటున్నారని ఏం మొఖం పెట్టుకుని ఆవిర్భావ దినోత్సవాలు, రైతు దినోత్సవాలు జరుపుకుంటున్నారని, క్వింటాల్‌కు 6కిలోల నుండ 10కిలోల వరకు తరుగు పేరిట దళారుల ముసుగులో సర్కార్ దండుకుంటుందని బీజెపి హుజూరాబాద్ శాసనసభ్యుడు, చేరికల కమిటీ అధ్యక్షులు ఈటల రాజేందర్ ఆదివారం ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఆబాది జమ్మికుంటలో రైతుకు జరిగిన అవమానాన్ని తీవ్రంగా ఖండించారు. బాధ్యత గల ప్రజాప్రతినిధులు ప్రజలకు సమాధానాలు చెప్పాలే తప్ప.. ఒక యజమానిలాగ రైతాంగాన్ని అవమానపరుస్తూ అసభ్యకరమైన మాటలు మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రైతాంగానికి బేషరతుగా క్షమాపణలు చెప్పాలని లేనిపక్షంలో రైతుల తిరుగుబాటు తప్పదని ఈటల రాజేందర్ హెచ్చరించారు. రాష్ట్రంలో రాచరిక కుటుంబపాలన కొనసాగుతున్నదని, యధారాజా.. తధ నేతలు అన్నట్లుగా మీదున్న రాచరిక చక్రవర్తులను చూసి గ్రామాలలో కొత్తగా వచ్చిన బిఆర్ఎస్ నేతలు ప్రజలను తక్కువ అంచనా వేస్తూ ఇష్టానుసారంగా దుర్భాషలాడుతున్నారని హుజూరాబాద్ నియోజకవర్గ ప్రజలు తెలంగాణ రాష్ట్రంలోనే చైతన్యవంతులైన ప్రశ్నించే స్వభావం గల ప్రజలని బూతులు మాట్లాడే నేతల నాలుకలను సమయం వచ్చినప్పుడు తెగకోసి పారేస్తారని ఈటల అన్నారు.

**రైతులకు క్షమాపణలు చెప్పకపోతే కౌశిక్‌ను గ్రామాలలో తిరగనియ్యం..**

**ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసమర్థ పాలన విధానాలను కప్పిపుచ్చుకోవడానికి ఆవిర్భావ దినోత్సవాల పేరిట కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నదని తెలంగాణ రాష్ట్ర ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు, హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ బాధ్యుడు బల్మూరి వెంకట్ ఆదివారం ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఆబాది జమ్మికుంటలో రైతువేదికలో రైతు దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి ఒక రైతును పట్టుకుని సిగ్గులేదా.. షరంలేదా.. అంటూ అసభ్యకరమైన వ్యాఖ్యలు మాట్లాడి యావత్తు తెలంగాణ రైతాంగాన్ని అవమాన పరిచాడని, బేషరతుగా రైతులకు క్షమాపణ చెప్పాలని బల్మూరి వెంకట్ డిమాండ్ చేసారు. లేనిపక్షంలో ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డిని రాష్ట్రంలో ఎక్కడ కూడా తిరగనివ్వమని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అడుగడుగున అడ్డుకుంటామని, ఇది ప్రజాస్వామ్య దేశమని కౌశిక్ రెడ్డి గుర్తించుకోవాలని వెంకట్ అన్నారు.

# ఘనంగా పోలీసుల సురక్షా దినోత్సవం



**- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే**

నర్సంపేట, జూన్ 4, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాలు సందర్భంగా 3వ రోజు షెడ్యూల్లో భాగంగా పోలీసు శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సురక్షా దినోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గౌరవ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్య మంత్రి కేసీఆర్ శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పోలీస్ వ్యవస్థలో సమూలంగా మార్పులు తీసుకువచ్చి ప్రజలకు శాంతి భద్రత కల్పించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పోలీసులతో ప్రజా సంబంధాలు ఏర్పడటం, ప్రజలు ఏదైన ఫిర్యాదు పెట్టుకొని పోలీస్ స్టేషన్‌కు పోతే వారికి ప్రత్యేక కూర్చి వేసి మంచి నీళ్ల ఇచ్చి మర్యాదగా మాట్లాడి దరఖాస్తు స్వీకరించి ఆ దరఖాస్తును పరిశీలన చేసి రసీదును కూడా ఇవ్వడం. తెలంగాణ ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా గత 9 సంవత్సరాలలో పోలీసుల పనితీరు గణనీయంగా పెరిగింది. అందులో కొన్నింటిని పరిశీలిద్దాం. అవి ఫ్రెండ్లి పోలీసింగ్, మహిళల భద్రత, డయల్ 100, చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై ఉక్కు పాదం, బలహీన వర్గాలకు భరోసా, వైట్ కాలర్ నేరగాళ్లపై ప్రత్యేక దృష్టి, సైబర్ నేరాల నియంత్రణ, రోడ్డు భద్రత, సిసి కెమెరాల నిఘా, ప్రమాదాల నివారణ కోసం రోడ్డు భద్రత, రైతన్నలకు భరోసా, సామాజిక బాధ్యత, యువతకు ఉచిత శిక్షణ మరియు జాబ్ మేళా, మాట ఘర్షణలకు లేని సమాజం, సంక్షేమ పథకాలపై ప్రత్యేక దృష్టి. ఈ కార్యక్రమంలో ఏసిపి, ఆర్డీవో, సిఐ, ఎస్ఐ, ఎంపీపీ, ఎంపిడివో, మండల పార్టీ అధ్యక్షులు, సర్పంచ్, గ్రామ ప్రజలు, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

**దుగ్గొండిలో..**

పోలీసులు ప్రజలకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలు అందిస్తారని నర్సంపేట ఏసిపి సంపత్‌రావు అన్నారు. మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా సురక్షా దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రజలకు పోలీసు చట్టాలపై అవగాహన కల్పించారు. 9 సంవత్సరాల్లో పోలీసు శాఖల్లో జరిగినటువంటి సంస్కరణలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్వో సంపత్‌కుమార్, సిఐ సూర్యప్రసాద్, ఎస్ఐ నవీన్‌కుమార్, సర్పంచ్‌లు, రేవూరి నారాయణరెడ్డి, ఎంపిటిసి మామునూరి సుమన్, బొమ్మగాని రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలి



దుగ్గొండి, జూన్ 4, ప్రభాతవార్త

బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్‌కుమార్ అన్నారు. మండలంలోని శివాజీనగర్ రేకంపల్లి గ్రామాల్లో ఆదివారం బడిబాట కార్యక్రమం దుగ్గొండి హైస్కూల్ ఉపాధ్యాయులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడి బయట ఉన్న బడి మానేసిన పిల్లలను బడిలో చేర్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటే ఉచిత విద్య పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనం ఉపకార వేతనం రవాణా సౌకర్యం ప్రభుత్వం అందిస్తుందన్నారు. విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించేందుకు ఎల్ఇడి టీవీల ద్వారా విద్యను భోదించడం జరుగుతుందన్నారు. ప్రైవేటు పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు దృఢుగా పనిచేస్తారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించే విధంగా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రావుల దేవేందర్, లీలావతి, అఖిల, మహేష్, వీరభద్రయ్యలు పాల్గొన్నారు. మండలంలోని తిమ్మంపేట, నారాయణతండా గ్రామాల్లో ప్రభుత్వ హైస్కూల్ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఉపాధ్యాయులు ప్రతి ఇంటికి వెళ్లి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటే మంచి ఫలితాలు వస్తాయన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేవిధంగా చేయాలని ఎంపిటిసి మాలోతు చంద్రునాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేష్, కల్పన, సౌజన్య, శ్రీదేవి, వాణి, హేమద్, ప్రకాష్, ఐలయ్యలు పాల్గొన్నారు.

## దశాబ్ధి ఉత్సవాల మీద వున్న సోయి దళితుల సమగ్ర అభివృద్ధిపై లేకపాయే



నర్సంపేట, జూన్ 4, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న దశాబ్ధి ఉత్సవాలపై వున్న సోయి దళితుల సమగ్ర అభివృద్ధిపై లేకపాయేనని, జీవో నెంబర్ 1 తీసుకువచ్చి దళితుల భూమి కొనుగోలు పథకాన్ని ఉమ్మడి వరంగల్ జిల్లాలో కొన్ని చోట్ల కొతమంది దళిత కుటుంబాలకు భూ పంపిణీ చేసి భూములు లేవనే సాకుతో చేతులెత్తేసిందని, దళితుల సమగ్ర అభివృద్ధికి తీసుకువచ్చిన దళిత బంధు పథకాన్ని ,సంక్షేమ పలాలను రెండు సంవత్సరాలుగా నిలిపివేసి దళిత కుటుంబాలకు తీరని అన్యాయం చేస్తుందని, దళిత బంధు పథకాన్ని యుద్ధ ప్రతిపాదికన మొత్తం దళిత కుటుంబాలకు అందించేలా అమలు చేయాలని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం నర్సంపేట మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహ సెంటర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో చుంచు రాజేందర్ మాట్లాడుతూ దళిత కుటుంబాలను అభివృద్ధి చేయకుండా, రైతుల పంటలకు గిట్టుబాటు ధర కల్పించకుండా, పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా రాష్ట్రంలో దశాబ్ధి ఉత్సవాలు నిర్వహించుకోవడం బాధకరమన్నారు. రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర కార్యదర్శి జన్ను సాంబయ్య, మైసి దేవేందర్, మాల మహానాడు పట్టణ అధ్యక్షులు ఈశ్వర్, రవి, మల్లయ్య, విజయ్ పాల్గొన్నారు.

## ఉప్పరపల్లిలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



చెన్నారావుపేట, జూన్ 4, ప్రభాతవార్త

మండలంలోని ఉప్పరపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. పాఠశాలలో 2001-2002 విద్యా సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులంతా ఒకే వేదికపై కలుసుకొని ఆత్మీయ సమ్మేళనం జరిపారు. ఒకరినొకరు ఆప్యాయపంగా పలకరించుకొని పాఠశాలలో చదివిన రోజులను గుర్తు చేసుకున్నారు. అలాగే నాడు విద్యాబుద్దులు నేర్పిన ఉపాధ్యాయులు లక్ష్మరెడ్డి, రుషి, సంపత్‌రావు, రాజగోపాల్, అలీ, ఎఫ్మోద్దిన్‌లను విద్యార్థులు ఘనంగా సన్మానించారు. అనంతరం పలువురు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రాజేందర్, రాజు, రమేష్, నవీన్, రాంచందర్, బాబు, శంకర్‌రావు, రాజేందర్, సుహాసిని, సుమలత, అనిత, రమ, శహబాష్, రమాదేవి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవు



చెన్నారావుపేట, జూన్ 4, ప్రభాతవార్త

ఎవరైనా వ్యక్తులు చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని ఎస్ఐ మహేందర్ అన్నారు. రాష్ట్ర అవతరణ ఉత్సవాల్లో భాగంగా పోలీసుల ఆధ్వర్యంలో మండలంలోని చెన్నారావుపేట, కోనాపురం, లింగగిరి గ్రామాల్లో ఆదివారం సురక్ష దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఫ్రెండ్లీ పోలిసింగ్ విధానాన్ని అమలు చేస్తుందన్నారు. దాని ద్వారా ప్రజలు నేరుగా పోలీసులను కలువచ్చాన్నారు. శాంతిభద్రతలను పర్యవేక్షించి ప్రజలకు రక్షణ కల్పించడమే పోలీసుల లక్ష్యమన్నారు. ఇందుకు ప్రజలు కూడా పోలీస్ చట్టాలను గౌరవించాలన్నారు. సైబర్ నేరాలు వేదింపులు సాంఘీక దురాచారాలు, సంఘ విద్రోహ చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయన్నారు. అలాగే వాహనదారులు తగిన గుర్తింపు పత్రాలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి కంది కృష్ణారెడ్డి, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు ఎండి రఫి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు కుండె మల్లయ్య, మాదారపు భాస్కర్, సుజాత, ఏఎస్ఐ లక్ష్మణమూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పలువురు పరామర్శ



చెన్నారావుపేట, జూన్ 4, ప్రభాతవార్త

మండల కేంద్రం చెన్నారావుపేటలో బాదిత కుటుంబాన్ని పలువురు నాయకులు శనివారం పరామర్శించారు. చెన్నారావుపేట గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పరకాల కొమురయ్య, కుమారుడు పరకాల రాజు శనివారం వడదెబ్బ తగిలి మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ మేరకు బిజెపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి మదన్మోహన్‌రావు గ్రామానికి చేరుకొని మృతదేహంపై పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. వీరి వెంట ఆ పార్టీ నాయకులు వనపర్తి మల్లయ్య, హంస రామకృష్ణ, నూకల కృష్ణయాదవ్, మౌనిక్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, సదయ్య, కూనమల్ల పృధ్వీరాజ్ తదితరులు ఉన్నారు. అలాగే బాదిత కుటుంబాన్ని మాజీ ఎంపిపి జక్క అశోక్, పరామర్శించారు. వీరితో పాటు బిఆర్ఎస్ కార్యకర్తలు ఉన్నారు.

## సుగుణ రైస్ మిల్లులో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం

నర్సంపేట, జూన్ 4, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణంలో సుగుణ రైస్ మిల్లులో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం జరిగింది. పూర్తిగా దగ్ధమైన లక్ష 50 వేల నగదు, విలువైన పత్రాలు, ధాన్యం దగ్ధమైనవి. మిల్లు యజమాని కొటుకూరి సాంబయ్యని గౌరవ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఓదార్చినారు. పరామర్శలో పట్టణ పార్టీ అధ్యక్షులు, రైస్ అసోసియేషన్ బాధ్యులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# పండించిన ధాన్యాన్ని కొనలేని ప్రభుత్వం

**- రైతు దినోత్సవం పేరుతో సంబరాలా..!**
**- జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ సురేందర్‌రెడ్డి**

మంథని రూరల్ - ప్రభాతవార్త



రైతు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో పోసి నెలరోజులు కావస్తున్నను ఇంత వరకు ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయకుండా రైతుల ఊసురు పోసుకుంటూ నేడు రైతు దినోత్సవం పేరుతో బిఆర్ఎస్ నాయకులు, అధికారులు సంబరాలు జరుపుకోవటం విడ్డూరమని కాంగ్రెస్ కిసాన్‌సెల్ జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని కన్నాల గ్రామంతో పాటు పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. . ఈ సందర ్బంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు గత నెలరోజుల నుండి పడిగాపులు కాస్తున్నారని నెలరోజులైన రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయటం లేదని ఆయన పేర్కొన్నారు. ఒక పక్క వర్షాకాల సమీపిస్తున్నను అధికారులు మాత్రం నిమ్మకునీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. అకాల వర్షాలకు వరిధాన్యం తడిసి అనేక కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం రంగుమారిపోయిందని రంగు మారిన ధాన్యాన్ని మిల్లరు కొనుగోలు చేయటం లేదని దీనితో రైతులు మరింత ఆవేదనకు గురవుతున్నారని ఆయన అన్నారు. రైతు పంట వేసిన నాటి నుండి విక్రయించుకునే వరకు అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుందని రైతు పట్ల ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందన్నారు. తమ ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని మండలంలో అనేక కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఆందోళన చేస్తు నిరసనలు చేస్తున్నను ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా రైతు దినోత్సవం పేరుతో గ్రామాల్లో సంబరాలు జరుపుకోవటం ఎంతరకు సమంజసమన్నారు. రైతులు సంతోషంగా ఉన్న సమయంలో సంబరాలు చేసుకోవాలన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్: చేశారు. ఆయన వెంట నాయకులు పర్శవేన మోహన్, భండారి వరప్రసాద్, అయిలి ప్రసాద్, తిరుపతి ఉన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా ముందుకు

**- పెద్దపల్లి డిసిపి వైభవ్ గైక్వాడ్**

పెద్దపల్లి, ప్రభాతవార్త.




శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా పోలీసులు ముందుకు సాగడం జరుగుతుందని పెద్దపల్లి డిసిపి వైభవ్ గైక్వాడ్ అన్నారు. ఆదివారం రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో సురక్షా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఏర్పాటు తరువాత పోలీసు శాఖలో అనేక మార్పులు వచ్చాయని, దేశంలో మరేతర రాష్ట్రంలో లేని విధంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని అన్నారు. పోలీసు శాఖలో హౌసింగ్ బోర్డు ద్వారా కార్యాలయాలకు ప్రత్యేక నూతన భవనాలు, పోలీసులకు ప్రత్యేక వాహనాలు ఇలా అనేక రకాలుగా సౌకర్యాలను కల్పిస్తుందని, వీటిని ఉపయోగిస్తూ నేరాలను నియంత్రించడం, నేరస్థులను పట్టుకోవడంలో పోలీసు శాఖ ఉత్సాహంతో పని చేస్తుందని అన్నారు. పోలీసుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించిందని అన్నారు. ప్రజలు పోలీసు శాఖకు సహకరిస్తూ శాంతి భద్రతల పరిరక్షణలో భాగస్వామ్యులు కావాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

# గోదావరిఖని కూరగాయల మార్కెట్ హమాలీల సమస్యలను పరిష్కరించాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖని కూరగాయల మార్కెట్‌లో పని చేస్తున్న హమాలీల సమస్యలను పరిష్కరించాలని ఏఐటియుసి అనుబంధ జిల్లా హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎం.ఎ.గౌస్, కండె లక్ష్మయ్యలు డిమాండ్ చేశారు. ఆదివారం కూరగాయల మార్కెట్‌లో జరిగిన హమాలీ కార్మికుల సమావేశంలో వారు మాట్లాడుతూ నిత్యం గోదావరిఖని కూరగాయల మార్కెట్‌లో హమాలీ కార్మికులు జీవన పోరాటం సాగిస్తున్నారని, వారి గత నాలుగు సంవత్సరాల క్రితం పెనెంచిన కూలీ రేట్లు చెల్లిస్తున్నారని, గడువు ముగిసినా ఇంత వరకు హోల్ సేల్ కూరగాయల వ్యాపారులు కూలీ రేట్లు ఇంత వరకు పెంచలేదని అన్నారు. దీంతో వారి కుటుంబాలను దయానీయ పరిస్థితుల్లో నెట్టుకురావాల్సి వస్తుందని అన్నారు. ఇప్పటికే ఈ విషయంపై వ్యాపారుల దృష్టికి తీసుకు పోయామని, త్వరలో సమావేశం నిర్వహించాలని కోరినప్పటికీ ఇంత వరకు స్పందించలేదని, వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. లేకపోతే సమ్మె చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు బండారి రవీందర్, గాలిపల్లి సతీష్, ఎండి.జానీమియా, కౌటం రవీందర్, గొర్రె రాజయ్య తదితరులున్నారు.

# రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

గోదావరిఖని, ప్రభాతవార్త.

తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి రాష్ట్ర 3వ మహాసభలు జూన్ 6, 7 తేదీల్లో మేడ్చల్‌లో జరుగుతున్నాయని, ఈ మహాసభలను జయప్రదం చేయాలని ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు కందుకూరి రాజారత్నం పిలుపునిచ్చారు. ఈ మేరకు గోదావరిఖనిలోని




భాస్కర్ రావు భవన్‌లో ఆదివారం మహాసభల పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. మహాసభలకు మున్సిపల్ స్టాఫ్, ఔట్ సోర్సింగ్ వర్కర్స్ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎజ్జ రాజయ్య, జూల మోహన్, టి.రమేష్ కుమార్, మాటూరి రాంచందర్, జాలిగం రాజు, గాజుల రాజు తదితరులున్నారు.

## వాహనం పేరిట మోసం

వీర్నపల్లి, ప్రభాతవార్త:

వీర్నపల్లి మండలం భూక్యతండాకు చెందిన ఓ వ్యక్తిని సైబర్ నేరగాళ్లు టార్గెట్ చేశారు. తక్కువ ధరకే వాహనం ఉందని మోసగించారు. ఈ ఘటన శనివారం చోటుచేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం...ఓ వెబ్‌సైట్‌లో తక్కువ ధరకే వాహనం వస్తుందని తెలియడంతో సంబంధిత నంబర్‌కు ఫోన్ చేశాడు. వారు చెప్పిన మాటలు నమ్మి 22 వేల వరకు పంపించాడు. తీర వాహనం రాకపోవడంతో మోసపోయినట్లు గ్రహించాడు. ఆతర్వాత పోలీసులను సంప్రదించాడు. పోలీసులు అవగాహన కల్పిస్తున్న చివరకు జనాలు మోసపోతూనే ఉండడం గమనార్హం.




## ఫాస్టర్ మాణిక్యం అకస్మిక మృతి

**- నివాళులు అర్పించిన జడ్పీ చైర్మన్**



మంథని - ప్రభాతవార్త

మంథని పట్టణంలోని సియోను ప్రార్థన మందిరం సీనియర్ ఫాస్టర్ పల్లె మాణిక్యం శనివారం రాత్రి గుండెపోటుతో మృతిచెందారు. మంథని నియోజకవర్గం ఫాస్టర్ల అసోషియేషన్ అధ్యక్షునిగా గత 20 సంవత్సరాలుగా కొనసాగుతున్న ఫాస్టర్ మాణిక్యం మృతిపట్ల నియోజకవర్గంలోని ఫాస్టర్లు సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాణిక్యం ఫాస్టర్ చేసిన సేవలను వారు గుర్తు చేసుకున్నారు. ఫాస్టర్ మాణిక్యం మృతి విషయం తెలుసుకున్న జడ్పీ చైర్మన్ పుట్ట మధు మాణిక్యం మృతదేహానికి నివాళులు అర్పించారు. కాగా మాణిక్యం మృతి క్రైస్తవ లోకానికి తీరని లోటని ఫాస్టర్లు వల్లూరి ప్రభాకర్, సంఘం పెద్దలు అంకరి కుమార్‌తో పాటు పలువురు ఫాస్టర్లు, సంఘం పెద్దలు సంతాపం వ్యక్తం చేశారు.

## నిరుపేద చిన్నారుకు పాకెట్ మనీ

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం కార్పొ రేషన్ 11వ డివిజన్ కార్పొరేటర్ పెద్దెల్లి తేజస్వి ప్రకాష్ తన కూతురు పెద్దెల్లి దేదీప్య 8వ జన్మదిన వేడుకలను సంజయ్ నగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో ఆదివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రాజ్‌ఠాకూర్ సతీమణి మనాలీ ఠాకూర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారిచే కేక్ కట్ చేయించారు. జ్యోతి గాంధీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పిల్లలకు పాకెట్ మనీని అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకులు దయానంద్ గాంధీ, అంగన్‌వాడీ టీచర్స్ పోతన విజయ, వకుల తిరుమల, షమీమా, ఆయా భూలక్ష్మి, బస్తీ పెద్దలు అట్ల జగ్గయ్య, గడ్డం రాజేష్, పెద్దెల్లి ప్రవీణ్, యాసాల శేఖర్ తదితరులున్నారు.

## రంగనాథ స్వామి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి మండలంలోని బొంపల్లి గ్రామంలో శ్రీ భూగోదా సమే శ్రీ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణ రావు ఆదివారం పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతోపాటు ఆయురారోగ్యాలు కలిగి ఉండాలని స్వామివారిని వేడుకున్నారు. కార్యక్రమంలో గోపగాని సారయ్య గౌడ్, నూగిల్ల మల్లయ్య, ఎడెల్లి శంకర్, గంగుల వెంకటేష్, గుర్రాల రాజు, జెడల రాజు, మొలగూరి శ్రీనివాస్, సెల్ రాజు, గుర్రాల రవి, తిరుపతి తదితరులున్నారు.

# ములుగులో ఘనంగా పోలీసుల సురక్ష దివాస్

**ర్యాలీని నిర్వహించిన ఎస్పీ గౌస్ ఆలం**

**ములుగు, జూన్ 4, (ప్రభాతవార్త) :**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ములుగు పోలీసులు సురక్ష దివాస్ ర్యాలిని ఎస్పీ గౌస్ ఆలం నేతృత్వంలో ఆదివారం ఉదయం జరిగింది. ఈ ర్యాలీకి జలవనరుల కమిటీ చైర్మన్ వీరమల్ల ప్రకాశ్, జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్యలు హాజరయ్యారు. జిల్లా ఏర్పడిన నాటి నుండి నేటి వరకు పోలీసు శాఖ సాధించిన విజయాలను దృశ్య రూపంలో వీడియోను కలెక్టర్ చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం ర్యాలీ ప్రారంభం కాగా కలెక్టర్, ఎస్పీ ఇతర ప్రభుత్వ అధికారులు సిబ్బంది ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ములుగు పోలీసు స్టేషన్‌లో ప్రారంభమైన ర్యాలీ జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్ వరకు కొనసాగింది. ములుగు జిల్లా పోలీస్ శాఖ



విధుల పట్ల ప్రజల అవగాహన కై కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖలోని ఒక్కో వర్టికల్‌కి ఒక స్టాల్ ఏర్పాటు చేసి పోలీస్ విధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. మొత్తంగా 12 స్టాల్స్ నిర్వహించగా అందులో ఆయుధాల ప్రదర్శన అల్లరి మూకలను నుండి రక్షించుకునే రియల్ గేర్ పరిశోధనలో కీలకమైన క్లూస్ టీం, ఫింగర్ ప్రింట్స్ ప్రాముఖ్యత, అత్యవసర సేవలందించే డయల్ 100 రాత్రి పగలు గస్తీ కాసే బ్లూ క్లోట్స్ , షీ టీంలు మరియు యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ కమ్యూనికేషన్ విభాగం, మత్తు పదార్థాలు మరియు ఫోక్సో చట్టం ప్రాముఖ్యత, సైబర్ నేరాల పట్ల అవగాహన, డ్రోన్ కెమెరా ఉపయోగం, ఆయుధాల ప్రదర్శన, పోలీస్ విభాగంలో అత్యంత కీలకమైన డాగ్ స్క్వాడ్, బాంబు స్క్వాడ్, రోడ్డు భద్రత అవగాహన, వరదల సమయంలో ప్రాణాలు తెగించి ప్రజలకు ఆవాసం, ఆహారం అందించిన పోలీసుల వీరత్వం వంటి అంశాలపై ప్రదర్శనలు నిర్వహించారు. భూపాలపల్లి కలెక్టర్ భవేశ్ మిశ్రా, డిఎఫ్ఓ రాహుల్ జాదవ్, అడిషనల్ కలెక్టర్ ఇలా త్రిపాఠి, జడ్పీ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి, ఎంపీపీ గంగ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్, డిపిఓ వెంకయ్య, జిల్లా బీసీ ఎస్సీ ఎస్టీ అధికారి లక్ష్మీనారాయణ, జడ్పీ సీఈఓ ప్రసూనా రాణి, సబ్ రిజిస్ట్రార్ తస్లీమా, ఓఎస్డి అశోక్ కుమార్, ఏటూరునాగారం ఏఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, అదనపు ఎస్పీ సదానందం, డిసిఆర్‌బి డీఎస్పీ సుభాష్ బాబు, డీఎస్పీ రవీందర్, సిఐలు రంజిత్ కుమార్, శంకర్, శివ ప్రసాద్, సిఐ సిసిఎస్ రవీందర్, ఆర్.ఐ అడ్మిన్ వెంకటనారాయణ, ఆర్.ఐ ఆపరేషన్స్ కిరణ్, సిఐ కమ్యూనికేషన్ రోహిత్, ఎస్సైలు కరుణాకర్, తాజోద్దీన్, ఓంకార్ యాదవ్, పవన్ కుమార్, వెంకటేశ్వర్లు, తహీర్ బాబా, సురేశ్, హరీష్, అశోక్, మధులిక, మౌనిక తదితరులు పాల్గొన్నారు.



## బండపల్లిలో ఘనంగా పోచమ్మ బోనాల పండుగ



**చందుర్తి, ప్రభాతవార్త :**

చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో పోచమ్మ బోనాల పండుగ ఆదివారం వైభవంగా జరిగింది. స్థానిక రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహిళలు ఇంటికొక బోనాన్ని డప్పు చప్పుళ్ళ మధ్య పోచమ్మ తల్లికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. బైండ్ల వారి నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు పండాలని ప్రతి సంవత్సరం పోచమ్మ తల్లికి మొక్కులు సమర్పించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ వేడుకల్లో బిఆర్ఎస్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి, ఉపసర్పంచ్ గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు గడ్డం తిరుపతిరెడ్డి, నాయకులు ఏనుగుల లచ్చిరెడ్డి, మల్లారెడ్డి, ఉపేందర్‌రెడ్డి, గడ్డం రవీందర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, ముస్కు మల్లారెడ్డి, తాడిశెట్టి తిరుపతిరెడ్డి, లచ్చిరెడ్డి, యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బ్రిడ్జ్ కింద వాగులో పసికందు మృతదేహం లభ్యం



**వేములవాడ, ప్రభాతవార్త :**

వేములవాడ మున్సిపల్ పరిధిలోని అయ్యోరిపల్లి బ్రిడ్జి కింద కుళ్ళిపోయిన పసికందు మృతదేహం ఆదివారం లభ్యమైంది. అయితే వాగులో పసికందు మృతదేహం కనిపించడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. పసికందు మృతదేహాన్ని ఎక్కడి నుండి తీసుకొచ్చారు అనే కోణంలో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. అనంతరం సంచిలో చుట్టి ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## కొండగట్టు ఆలయం వద్ద భక్తుడు మృతి

**మల్యాల, ప్రభాతవార్త :**

కొండగట్టు అంజన్న ఆలయం అవుట్ పోస్టు సమీపంలో చెప్పులు విడుచు స్థలం వద్ద కమలాపూర్ మండల కేంద్రంకు చెందిన అజ కిష్టయ్య(70) అనే భక్తుడు కుప్పకూలి మృతి చెందిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. వెంటనే అతని బంధువులు అంబులెన్స్‌కు సమాచారం అందించగా అప్పటికే అతను మృతి చెందినట్లు నిర్ధారించారు. సదరు భక్తుడు స్నానమాచరించి గుడిలోకి వెళ్లేందుకు నడుచుకుంటూ వస్తున్న క్రమంలో కుప్పకూలిపోయినట్లు ఈ మేరకు మల్యాల పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :**

కాల్వశ్రీరాంపూర్ మండలంలోని వెన్నంపల్లి గ్రామానికి చెందిన గొర్రెల కాపరి జంగా కొమురయ్య ఇటీవల పిడుగు పడి మృతి చెందాడు. ఆదివారం గొర్రెల కాపరి జంగా కొమురయ్య కుటుంబ సభ్యులను సమాజ్వాద్ పార్టీ రాష్ట్ర కోశాధికారి మేకల కృష్ణ యాదవ్ పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఆ పార్టీ అధ్యక్షుడు ప్రొఫెసర్ సింహాద్రి ఆదేశాల మేరకు మృతుని కుటుంబ సభ్యులకు 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఆయన వెంట సమాజవాది పార్టీ జిల్లా అధ్యక్షుడు మారం తిరుపతియాదవ్, జూలపల్లి మండల అధ్యక్షుడు వెంకటరమణ ఉన్నారు.

## గీతా కార్మికుల ఇన్సూరెన్స్ కోసం పేర్లు నమోదు చేసుకోవాలి

**ఎలిగేడు, ప్రభాతవార్త :**

టిసిఎస్‌టిఎఫ్‌టి గీత కార్మిక సొసైటీ సభ్యులు గీత బీమా ఇన్సూరెన్స్ కోసం పేర్లు నమోదు చేసుకోవాలని ఎక్సైజ్ మనీషా రాథోడ్ తెలిపారు. సొసైటీ సభ్యులు గీత బీమా ఇన్సూరెన్స్ కోసం పేర్లు నమోదు చేసుకోవాలని ఎక్సైజ్ ఎస్సై మనీషా రాథోడ్ తెలిపారు. సొసైటీ సభ్యులు పేరు తండ్రి పేరు పుట్టినరోజు ఆధార్ కార్డు నెంబర్, మొబైల్ నంబర్, ఐడీ కార్డు నెంబర్, కులము ఇంటి నంబరు, ఊరు పేరు, మండలం పేరు, నామిని పూర్తి వివరాలు ఈ నెల 29 లోగా పెద్దపల్లి ఎక్సైజ్ కార్యాలయంలో అందజేయాలని సూచించారు.

## లక్ష్మీదేవిపేట మహిళా మత్స్య పారిశ్రామిక సంఘం కమిటీ ఎన్నిక

### అధ్యక్షులుగా ఎంబటి మమత, ఉపాధ్యక్షురాలు గుండ్ల మహేశ్వరి, కార్యదర్శి మామిండ్ల మేఘన

**వెంకటాపూర్, జూన్ 4, (ప్రభాతవార్త) :**

వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలో మహిళా మత్స్య పారిశ్రామిక సంఘం కమిటీ నియామకం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు సాద శంకర్, ఉపాధ్యక్షులు గోండ సారంగం, సెక్రటరీ రెడ్డి సాంబయ్యల ఆధ్వర్యంలో జరిగింది. మహిళా సొసైటీ అధ్యక్షురాలిగా ఎంబటి మమత, ఉపాధ్యక్షురాలిగా గుండ్ల మహేశ్వరి, కార్యదర్శిగా మామిండ్ల మేఘన, డైరెక్టర్లుగా దయ్యాల సోమలక్ష్మీ, పంజవేన స్వరూప, జోడు సూరక్క, జోడు సమ్మక్క, గుండ్ల సాధన, ఏదుల సాహితిలు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఈ ఎంపిక కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ సాద శంకర్, వైస్ చైర్మన్ గోండ సారంగపాణి, కార్యదర్శి రెడ్డి సాంబయ్యలతో పాటు డైరెక్టర్లు గాజవేన రమేష్, గొడుగు సదయ్య, రెడ్డి కిషన్, మహిళలు సుమారు 70 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ సాద శంకర్ మాట్లాడుతూ ముదిరాజు మహిళలు చైతన్యవంతులు కావాలని తెలిపారు. ముదిరాజు మహిళలు సామాజిక, రాజకీయ, ఆర్థిక రంగాల్లో ముందుకు పోవాలని ఆయన ఆకాంక్షించారు.

## రామప్పను సందర్శించిన కేంద్ర మంత్రి

### బిజెపి మండల అధ్యక్షులు భూక్య జవహర్ లాల్ ఆధ్వర్యంలో మంత్రికి స్వాగతం పలికిన బిజెపి నాయకులు

**వెంకటాపూర్, జూన్ 4, (ప్రభాతవార్త) :**

రామప్ప దేవాలయానికి ప్రపంచ వారసత్వ సంపదగా యునెస్కో గుర్తింపు తీసుకు రావడంతో పాటు ఆలయ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుందని ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ సహాయ మంత్రి బి.ఎల్ వర్మ అన్నారు. మహజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా రామప్ప దేవాలయాన్ని సందర్శించగా బిజెపి మండల అధ్యక్షులు భూక్య జవహర్ లాల్‌తో కలిసి బిజెపి శ్రేణులు బి.ఎల్ వర్మ రామప్పలో పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. కేంద్ర మంత్రికి ఆలయ పూజారులు పూర్ణ కుంభ స్వాగతం పలికి రామలింగేశ్వరుడి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం గైడ్‌లు గోరంట్ల విజయ్ రామప్ప దేవాలయం శిల్ప సంపదను, ఆలయ ప్రాశస్త్యంను వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కారుపోతుల యాదగిరి, అల్లె శోభన్, మైదుగుల తిరుపతి రెడ్డి, పత్తి నాగేశ్వ రావు, సంజీవరెడ్డి, కారుపోతుల దేవేందర్, వీరస్వామి, గూడెపు సంతోష్, కన్నెబోయిన పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**ఎలిగేడు, ప్రభాతవార్త :**

ఈ నెల 30 న చల్మెడ ఆనందరావు ఆసుపత్రిలో అన్ని వ్యాధులకు సంబంధించిన వారికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేస్తారని ఆనందరావు బాధ్యులు రాచమడుగు శ్రీనివాసరావు తెలిపారు. ఆదివారంలో విలేకరులతో మాట్లాడుతూ దగ్గు, దమ్ము, పక్షవాతం, కంటి చెవి ముక్కు, గొంతు నరాల వ్యాధులు కిడ్నీ గుండె ఆర్థమెలు చిన్నపిల్లలకు సంబంధించిన వ్యాధులకు పరీక్షలు నిర్వహించి మందులు అందజేస్తారని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మీ వెంట రేషన్ కార్డు తీసుకొని రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాడ కొండల్‌రెడ్డి, బోయ వాల్మీకి సంఘం జిల్లా అధ్యక్షుడు గుడుగుల మహేందర్‌లు ఉన్నారు.

## చెట్టుపై నుంచి జారిపడి మృతి

**ముత్తారం, ప్రభాతవార్త.**

చెట్టుపై నుంచి జారపడి ముత్తారం మండల కేంద్రానికి చెందిన పెయ్యల చంద్రయ్య (62) ఆదివారం మృతి చెందాడు. తన ఇంటి వద్ద ఉన్న చెట్టును నరకడానికి చెట్టుపైకి ఎక్కాడు. ఈ క్రమంలో కాలుజారి కిందపడిపోయాడు. చంద్రయ్యకు తీవ్ర గాయాలు కాగా కుటుంబ సభ్యులు కరీంనగర్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందాడు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బేతి రాములు తెలిపారు.

# దళితుల అభ్యున్నతికై దళితబంధు ఆవిష్కరించిన కేసీఆర్

- సీఎం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల్లో దళితబంధు గొప్ప పథకం
- దశాబ్ది ఉత్సవాల్లో దళితబంధు యూనిట్లు ప్రారంభం సంతోషకరం
- వేములవాడ శాసన సభ్యులు చెన్నమనేని రమేష్



**వేములవాడ, ప్రభాతవార్త :**
దళితుల అభ్యున్నతికై దళితబంధు ఆవిష్కరించిన ముఖ్యమంత్రి కేసీఆర్ దళితబంధు పథకాన్ని ప్రవేశపెట్టారని వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు అన్నారు. వేములవాడ నియోజకవర్గంలో మొదటి దశలో 10 కోట్లతో 100 స్కీముల్లో భాగంగా వేములవాడ మున్సిపల్ పరిధిలోని కోనాయిపల్లిలో రాజేష్ ఫోటో అండ్ వీడియో గ్రాఫీ, లక్ష్మీపురంలో భూలక్ష్మి డైయిరీ ఫామ్ మరియు పట్టణ కేంద్రంలోని ఓటారుకారి సుజాత ఫుట్‌వేర్‌ను శాసన సభ్యులు చెన్నమనేని రమేష్‌బాబు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో మొదటి దశలో 100 యూనిట్లను పారదర్శకంగా ఎంపిక చేశామన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక చేసిన అభివృద్ధి కార్యక్రమాల్లో దళితబంధు ప్రత్యేకమన్నారు. దళితుల కుటుంబాల్లో ఆర్థిక స్వావలంబనకు ఈ పథకం ఎంతో కృషి చేస్తుందన్నారు. సీఎం కేసీఆర్ మరో 110 కోట్లతో 1100 యూనిట్లను శాసన సభ్యులకు మంజూరు చేశారని వాటితో పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తామన్నారు. పట్టుదల, నైపుణ్యంతో ఈ స్కీమును మరింత ముందుకు తీసుకెళ్లాలన్నారు. బ్యాంకు లింకేజ్ లేకుండా నడుస్తున్న స్కీమ్ దళితబంధేనన్నారు. మరో 1100 యూనిట్లను మంజూరు చేసిన సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వచ్చిన అవకాశాన్ని లబ్ధిదారులు ఉపయోగించుకొని ఆర్థికాభివృద్ధి చెందాలన్నారు. రానున్న రోజుల్లో డబుల్ బెడ్‌రూం ఇండ్లను లబ్ధిదారులకు ఎంపిక చేసి గృహాలు నిర్మిస్తామని తెలిపారు. నియోజకవర్గంలో అన్ని వాగ్దానాలు పూర్తి చేసి రానున్న రోజుల్లో గులాబీ జెండా ఎగురవేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి రాజు, పట్టణ అధ్యక్షులు పుల్కం రాజు, కౌన్సిలర్లు జడల లక్ష్మి, నరాల శేఖర్, ఇప్పపూల అజయ్, యాచమనేని శ్రీనివాస్, కోఆప్షన్ సభ్యులు మల్లేశం, బాబూన్, నాయకులు నామాల లక్ష్మిరాజం, కొండ కనకయ్య, గూడూరి మధు, కృపాల్, క్రాంతి, రాము తదితరులు పాల్గొన్నారు.

# దశాబ్ది ఉత్సవాలు కాదు డబుల్ బెడ్‌రూంలు ఇవ్వండి

- అర్ధాంతరంగా ఆగిపోయిన డబుల్ బెడ్‌రూంలను పరిశీలించిన ఆది శ్రీనివాస్



**వేములవాడ, ప్రభాతవార్త :**
దశాబ్ది ఉత్సవాల పేరిట సంబరాల కంటే ముందు ఇండ్లులేని పేదలకు డబుల్ బెండ్‌రూంలు అందించే ఆలోచన చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ బస్ డిపో పక్కన అర్ధాంతరంగా ఆగిపోయిన డబుల్ బెడ్‌రూంలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లులేని ఊరు మీరు చూపెడితే అక్కడ మేము ఓటు అడగమని, మరి డబుల్ బెడ్‌రూం ఇండ్లు లేని ఊరు మేము చూపిస్తే వచ్చే ఎన్నికల్లో మీరు ఓటు అడగకుండా ఉండండి అని పేర్కొన్నారు. 2018 ఎన్నికల కంటే ముందు వేములవాడ పట్టణంతో పాటు నియోజకవర్గంలో సుమారు పదివేల పైచిలుకు డబుల్ బెడ్‌రూంలు మంజూరు చేస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. ఇంకా పూర్తి కాని పనులతో నాసిరకపు నాణ్యతలేని పనులతో అప్పుడే గుంతలు పడుతున్న డబుల్ బెడ్‌రూం నిర్మాణాలను చూస్తే పేద ప్రజలపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి తెలుస్తుందన్నారు. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అప్పుడు నిర్మాణాలు పూర్తిచేసి పేదలకు డబుల్ బెడ్‌రూంలు అందిస్తామన్నారు. అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన విధంగా పేదలు ఎవరైనా ఇండ్లు నిర్మించుకుంటే 5 లక్షలు నిధులు మంజూరు చేస్తామన్నారు. వడ్లు కొనుగోలులో వడ్లను మాత్రం కొనుగోలు చేస్తలేరు, లారీల కొరత తీరుస్తలేరు కానీ రైతుదినోత్సవం నిర్వహించడం రైతుల పట్ల ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ రూరల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, వకుళాభరణం శ్రీనివాస్, నాయకులు చిలుక రమేష్, ముడికె చంద్రశేఖర్, చంద్రగిరి శ్రీనివాస్‌గౌడ్, కూరగాయల కొమురయ్య, పాత సత్యలక్ష్మి, కనికరపు రాకేష్, నాగుల విష్ణుప్రసాద్, తోట లహరి, బొజ్జ భారతి, ఎర్రం రాజు, చిలువేరి శ్రీనివాస్‌గౌడ్, పల్లపు రాజేందర్, లింగంపల్లి కిరణ్, వస్తాదు కృష్ణగౌడ్, ఎర్రం ఆగయ్య, దేవేంద్ర, దేవరాజు, రాజనర్సు, ప్రభాకర్‌రెడ్డి, వంగ పర్శరాం, తిరుపతి, అక్కనపల్లి నరేష్, సాబీర్, మర్రిపల్లి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# రూ.5 కోట్లతో నిర్మించే స్టేడియం పనుల పరిశీలన

**వేములవాడ, ప్రభాతవార్త :**
వేములవాడ పట్టణంలో రూ.5 కోట్లతో నిర్మించే స్టేడియం పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి రాజు, కౌన్సిలర్లతో కలిసి వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆగస్టు 15లోగా నాణ్యతతో నిర్మాణాలు చేపట్టి పనులను పూర్తి చేయాలని



అధికారులు, ఏజెన్సీ వారిని ఆదేశించారు. స్టేడియం పక్కన డ్రైన్ నిర్మాణం కొరకు కలెక్టర్ నిధులు మంజూరీకి సుముఖంగా ఉన్నారని త్వరలో ఆ పనులు కూడా చేపడుతామని తెలిపారు. వేములవాడ పట్టణంలో అన్ని వసతులను పూర్తి చేస్తున్నామని స్టేడియం పనులు కొంత ఆగిపోయి ఉంటే మంత్రి కేటీఆర్ రూ.5 కోట్లు మంజూరు చేసినందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు.

# ఎమ్మెల్యే చేతుల మీదుగా దశాబ్ది ఉత్సవాల వీడియో సాంగ్ ఆవిష్కరణ



**చందుర్తి, ప్రభాతవార్త :**
చందుర్తి మండల కేంద్రానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు మేడికాల అంజయ్య రూపొందించిన తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల వీడియో గీతాన్ని వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావం నాటి నుండి నేటి వరకు తెలంగాణ సాధించిన అభివృద్ధిని, వివిధ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకునే విధంగా అవగాహన కలిగించేలా, వీడియో గీతాన్ని రూపొందించడం అభినందనీయమన్నారు. దేశ ప్రగతిలో ముందు నిలుస్తూ తెలంగాణ నేడు దశాబ్ది పండుగ ఉత్సవాలను జరుపుకుంటుంది చూడు అంటూ సాగే ఈ గీతంలో అమరవీరుల స్థూపం, నూతన సచివాలయం, అంబేద్కర్, విగ్రహం, మెట్రో రైల్ ప్రాజెక్టు, కాళేశ్వరం వంటి ప్రతిష్టాత్మక నిర్మాణాలు, టి హబ్, కమెండ్ కంట్రోల్ వంటి సేవలు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, రైతుబంధు, రైతుభీమా, దళితబంధు వంటి సంక్షేమ పథకాలను ఆదరంగా రూపొందించిన ఈ వీడియో గీతం పలువురి ప్రశంసలు అందుకుందన్నారు. దీనికి గీత రచయిత ఆడెపు రవీందర్, సంగీతం, గానం పూర్ణచందర్ బైరి, గాయిత్రి, విజువల్స్, ఎడిటింగ్ రూపకల్పన మేడికల అంజయ్య చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, నాయకులు నామాల లక్ష్మిరాజం, కొండ కనకయ్య, గూడూరి మధు, జడల లక్ష్మి, శ్రీను, పొలాస నరేందర్, కృపాల్, జోగిని శంకర్, నీలం కళ్యాణి, పుల్కం రాజు తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే ఎన్నికల కోసమే సీఎం కేసీఆర్ దశాబ్ది ఉత్సవాలు చేస్తున్నారు

- ప్రజలు గమనించాలి
- బిజెవైఎం మండల అధ్యక్షుడు కోల ఆంజనేయులు




**తంగళపల్లి, ప్రభాతవార్త :**
తంగళపల్లి మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో బిజెవైయం నాయకులు ఆదివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బీజేవైఎం మండల అధ్యక్షుడు కోల ఆంజనేయులు మాట్లాడుతూ బిఆర్‌ఎస్ పాలనలో రాష్ట్ర ప్రజలు దగాపడ్డందుకా ఈ దశాబ్ది ఉత్సవాలు అని ప్రశ్నించారు. పోలీసుల పహారాలో రైతు దినోత్సవాలు జరిపి, ప్రశ్నించిన రైతులను బెదిరించడమా అని మండిపడ్డారు. తొమ్మిదేళ్ళ కింద రాష్ట్ర అప్పులు 60 వేల కోట్లు ఉంటే ఇప్పుడు 6 లక్షల కోట్లున్న మాట వాస్తవం కాదా అంటూ ఆరోపించారు. కుప్పలు తెప్పలుగా అప్పులు చేసి భవిష్యత్ తరాలపై మోయలేని భారం మోపిన ఘనత సీఎం కేసీఆర్‌ది అని ఫైర్ అయ్యారు. పండించిన పంటను అమ్ముకోవడానికి రైతులు ఇబ్బందులు పడుతుంటే రైతు దినోత్సవాలు జరపడానికి సిగ్గుండాలని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల కోసమే సీఎం కేసీఆర్ ఉత్సవాలను నిర్వహిస్తున్నారని, ప్రజలు గమనించాలన్నారు. వడ్లు అమ్ముడు పోక రైతులు రోడ్లు ఎక్కుతుంటే ఉత్సవాల పేరిట వేడుకలు చేసుకుంటున్న మిమ్మల్ని ఏమనాలో అర్థం కావడం లేదన్నారు. ప్రజా సమస్యలపై ఒక ప్రతిపక్ష పార్టీగా పోరాడుతూనే ఉంటామని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్‌ఎస్ పతనం ఖాయమన్నారు. ఈ సమావేశంలో బిజేవైఎం ఉపాధ్యక్షుడు మంచిగట్ల ప్రసాద్, ఉపాధ్యక్షుడు సాయికుమార్, ప్రశాంత్, కన్నె అరుణ్, వాసాల ప్రసాద్, రజనీకాంత్, శ్రీధర్ తదితరులు ఉన్నారు.

## దత్తయిపల్లిలో సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్


తుర్కపల్లి ప్రభాతవార్త:



మండలంలోని దతాయిపల్లి గ్రామంలో ఎస్‌డిఎఫ్ ఫండ్ ద్వారా మంజూరు అయిన 25 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులను సర్పంచ్ వెన్నకూచి రామ్మోహన్ శర్మ ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, వార్డు సభ్యులు గుంటి మల్లేష్ యాదవ్, పోతరాజు కృష్ణ, జెరిపోతుల చంద్రయ్య, గ్రామస్తులు గొప్ప చంద్రారెడ్డి, కొండం బాల్లయ్య, కొడారి పరమేష్ యాదవ్, పోతరాజు ఇస్తారి, ఆలేటి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుని నూతన గృహప్రవేశంలో పాల్గొన్న తుర్కపల్లి సర్పంచ్

తుర్కపల్లి ప్రభాతవార్త:



యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఎలగల రాజయ్య గృహ ప్రవేశంలో తుర్కపల్లి సర్పంచ్ పడాల వనిత శ్రీనివాస్ ఆదివారం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రేనికుంట శ్రీ భవానిశంకర స్వామివారి ఆలయంలో శ్రీగాయత్రి మృత్యుంజయ హోమం

రాజాపేట ప్రభాతవార్త:



పౌర్ణమి సందర్భంగా రాజాపేట మండలం రేణికుంట గ్రామంలోని శ్రీ భవానిశంకర స్వామి ఆయలంలో పద్మ బ్రాహ్మణులు పెంట సత్యనారాయణ పంతులు, చెడిదీపు కృష్ణ పంతులు, ఆలయ అర్చకులు రేగొండ పాండురంగం పంతులు శ్రీగాయత్రి మృత్యుంజయ హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బొద్దుల బాలస్వామి, ఆడెపు బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ జరిగింది.

## రాఘునాథపురం వేడుకల్లో పాల్గొన్న బీర్ల ఐలయ్య

రాజాపేట ప్రభాతవార్త:

మండలంలోని రఘునాథపురం గ్రామంలో దుర్గమ్మ పండుగ వేడుకల్లో ఆదివారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల ఐలయ్య పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి దివేనలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. విరితోపాటు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిజెపి నాయకులు

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండల కేంద్రంలో జరిగిన బిజెపి జిల్లా సీనియర్ నాయకుడు ఆకుల సైదులు సోదరుని వివాహ వేడుకల్లో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కసం వెంకటేశ్వర్లు యాదవ్ పాల్గొన్నారు. అనంతరం వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు కొక్కొండ లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ సత్యనారాయణ, వెంకటేష్, రమేష్‌నాయక్, సురేష్ నాయక్, శివ నాయక్, మలేష్ నాయక్, శ్రీను, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దయ్యాల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ పండుగలో పాల్గొన్న బిజెపి నాయకుడు


తుర్కపల్లి ప్రభాతవార్త:



మండలంలోని మల్కాపూర్ దుర్గమ్మ పండుగ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ కసం వెంకటేశ్వర్లు యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు కొక్కొండ లక్ష్మీనారాయణ, శ్రీను నరసింహానాయక్, జంపాల శ్రీను, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దయ్యాల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ కుమార్తెల సారీ ఫంక్షన్‌లో పాల్గొన్న టీపీసీసీ అధికార ప్రతినిధి

తుర్కపల్లి ప్రభాతవార్త:



మండలంలోని రుస్తాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ మారగోని రమాదేవి శ్రీరామూర్తి గౌడ్ కుమార్తెల సారి ఫంక్షన్‌కు రాష్ట్ర టీపీసీసీ అధికార ప్రతినిధి, మీడియా కో ఆర్డినేటర్ బోరెడ్డి ఆయోధ్యరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎరుకల వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్టలో కుక్కల స్వైర విహారం

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త ::



స్థానికులు చెబుతున్న వివరాల ప్రకారం యాదగిరిగుట్ట బీసీ కాలనీలో కుక్కలు స్వైరవిహారం ఎక్కువైంది. ఆదివారం ఇద్దరు మహిళలపై కుక్క దాడి చేసిన సంఘటన నెలకొంది. పట్టణంలో కుక్కల బెడత ఎక్కువ అవుతుందని బయటకు వెళ్ళాలంటే పిల్లలు, వృద్ధులు కుక్కలతో భయపడుతున్నారని, ఇట్టి విషయంపై పలుమార్లు మున్సిపల్ అధికారులకు చెప్పిన పట్టించుకోలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాజాగా ఒక కుక్క కాలనీలో ఇద్దరు మహిళలకు కండ ఊడేలా కరిచింది. బీసీ కాలనీలో పలువురు భయాందోళనకు గురువుతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి కుక్కల్ని అరికట్టాలని కోరుతున్నారు. అలాగే వాటిని పెంచుకున్న యాజమాన్యంని కూడా మందలించాలని స్థానికులు కోరుకుంటున్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి, కొనుగోలు పూర్తి చేయాలి

మోత్కూరు ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర శతాబ్ది ఉత్సవాల్లో మునిగతిన ప్రభుత్వం, మార్కెట్‌లో ధాన్యం కొనుగోలు కోసం నిరీక్షిస్తున్న రైతులను విస్మరిస్తుందని, ధాన్యం కొనుగోలులో వేగం పెంచి, వెంటనే కొనుగోళ్లు పూర్తి చెయ్యాలని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రకటన ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తక్షణం ప్రభుత్వం స్పందించి వెంటనే కొనుగోళ్లు పూర్తి చెయ్యాలని, లేని పక్షంలో రైతులతో కలిసి ఎమ్మార్వో కార్యాలయం ముందు ఆందోళన చేపడుతామని అన్నారు.

## మృతుడి కుటుంబానికి కర్నెజ్యోతి వీరేశం ఆర్థిక సహాయం

మోత్కూరు ప్రభాతవార్త:



మండలంలోని దాచారం గ్రామంలో ఆదివారం చనిపోయిన చిల్లర గంగయ్య కుటుంబంను కర్నె జ్యోతి వీరేశం పరామర్శించి రూ.5వేలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మంగపండ్ల ధనమ్మ మలయ్య, మాజీ ఉపసర్పంచ్ కప్పల లింగయ్య, వార్డు మెంబర్స్ బీమానబోయిన మల్లయ్య, జాల లింగయ్య, చిల్లర పర్వతాలు, ననుబోతు నరేందర్, భీమానబోయిన అవిలయ్య, మహేష్, చిల్లర సత్తయ్య, శంకరయ్య, మల్లయ్య, ముంత భిక్షమయ్య, మర్రి నర్సయ్య, మర్రి భిక్షమయ్య, ఆవుల భిక్ష్మయ్య, భయ్యం రవి, సూరారం అశోక్, తొగరు రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

## మాజీ ఎంపిపి దంపతులకు ఘనసన్మానం

కట్టంగూర్, జూన్ 4 ప్రభాతవార్త



మండలకేంద్రమైన కట్టంగూర్‌లోని సాందీపని ఉన్నత పాఠశాలకు చెందిన పూర్వవిద్యార్థులు 2003-2004 బ్యాచ్‌కు చెందిన వారు ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఘనం జరుపుకున్నారు. ఈసందర్భంగా విద్యార్థులు తమ గురువులను పూలమాలలు, శాలువాలు, మెమొంటలోలతో ఘనంగా సన్మానించి గత స్మృతులను నెమరువేసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు మాట్లాడుతూ 20 సంవత్సరాల పదో తరగతి బ్యాచ్ మళ్ళీ కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా తమ గురువులైన మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సాందీపని పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్ దంపతులు, పోగుల రాములుగౌడ్, కానుగు లింగయ్య, పటేల్ నర్సిరెడ్డి, ఎస్.శాలి, ప్రకాష్, నాగోజు శ్రీధర్, నాగిరెడ్డి, లక్ష్మి, కళావతి, పద్మ పాల్గొనగా పూర్వ విద్యార్థులు రెడ్డిపల్లి శంకర్, ముత్యాల లింగయ్య, ఐతగోని గౌతమ్, దండెంపల్లి వెంకన్న, మాదగోని సతీష్, చౌగోని సతీష్, శ్రీపాద పవన్, దయాకర్, గుండు నాగరాజు, ఆకుల వెంకన్న, బెల్లి నాగరాజు, రమేష్, ఇల్లెందుల వాసవి, బి.స్వప్న, సుంకరబోయిన కవిత, మంజుల, అనూష పాల్గొన్నారు.

# ఘనంగా రైతు దినోత్సవం

## భారీగా హాజరైన రైతులు, ప్రజాప్రతినిధులు

డిండి, జూన్ 4 ప్రభాతవార్త





డిండి మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా రైతు వేదిక వద్ద రైతులతో కలిసి ఎడ్లబండ్లపై ర్యాలీ నిర్వహించి ఆత్మీయ సమ్మేళానాన్ని నిర్వహించారు. రైతులతో కలిసి ప్రజాప్రతినిధులు, రైతులు, అధికారులు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపిపి మాధవరం సునీతా జనార్ధన్‌రావు మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ మాధవరం శ్రీనివాసరావు, డిండి సర్పంచి మేకల సాయమ్మకాశన్న, డిండి ఎంపిటిసి బుసిపాక వెంకటయ్య, ఏసిఎస్ వైస్ చైర్మన్ మల్లయ్య, డైరెక్టర్లు శ్రీను, రాజేందర్‌రెడ్డి, మండల కోఆప్షన్ జహంగీర్, బలుముల తిరుపతయ్య, తండు చంద్రయ్యగౌడ్, తండు శ్రీనుగౌడ్, మండల తహశీల్దార్ చంద్రశేఖర్, ఆర్ఐ గోపరాజు, ఏవో హేమలత, ఏ ఈఓ పరమేశ్వరి, సూపరిండెంట్ డానియల్, సీఈవో బాలిరెడ్డి, అంగన్వాడి సిబ్బంది లావణ్య, చంద్రకళ, ఏఎన్ఎం రుక్సానా, ఆశా సరిత రైతు సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# దశాబ్ది ఉత్సవాల సందర్భంగా నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ

దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ప్రతి సోమవారం రోజు నిర్వహించే కార్యక్రమంలో భాగంగా నేడు ఈనెల 5న జరిగే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ టి.వినయ్‌క్రిష్ణారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా అధికారులు రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల నిర్వహణలో నిమగ్నమై ఉన్నందున నేడు జూన్-5న సోమవారం నిర్వహించు ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు, ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని జిల్లా కలెక్టర్ ఈ ప్రకటనలో తెలిపారు.

# బొడ్రాయి పండుగలో దూదిమెట్ల దంపతులు

నకిరేకల్, జూన్ 4 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర గొర్రెల,మేకల అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ దూదిమెట్ల రాజేశ్వరి బాలరాజు యాదవ్ గారి స్వగ్రామం పాలెంలో కుటుంబ సమేతంగా గ్రామంలో నెలకొల్పుతున్న బొడ్రాయి పండుగ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు ప్రజలతో కలిసి ఆప్యాయంగా మాట్లాడుతూ, గ్రామ దేవతకు ప్రతినిధిగా భావిస్తూ, గ్రామానికి గజ స్థంభం లాగా కొలిచే బొడ్రాయి కార్యక్రమం గ్రామంలోని యావత్తు సబ్బండ వర్గాల ప్రజలు కుల, వర్గ భేదాభిప్రాయాలు లేకుండా, మనమంతా కలిసి కన్నుల పండుగగా జరుపుకోవడం సంతోషంగా ఉందని కొనియాడారు. ప్రజలంతా కులమతాల కతీతంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయికి ఎదిగిన విద్యార్థిని నేత తమ గ్రామంలో జరిగే పండుగకు హాజరు కావడంతో యువత సంతోషంతో సంబరాలు జరుపుకున్నారు.

# నేడు రామన్నపేటలో విద్యుత్ విజయోత్సవం

కట్టంగూర్, జూన్ 4 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా ఈనెల 5వ తేదీన నకిరేకల్ నియోజకవర్గంలోని రామన్నపేట మండలకేంద్రంలో విద్యుత్ విజయోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసినట్లు మండల విద్యుత్‌శాఖ ఎఇ నోముల సురేష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఈకార్యక్రమానికి నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, విద్యుత్ వినియోగదారులు, విద్యుత్‌శాఖ ఉద్యోగులు ఈ కార్యక్రమానికి హాజరుకావాల్సిందిగా సురేష్ విజ్ఞప్తి చేశారు.

# కొండమడుగు కాంగ్రెస్ కమిటీ ఎన్నిక

బీబీనగర్, జూన్ 4 ప్రభాతవార్త



బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామ కాంగ్రెస్ కమిటీ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షు నిగా పంజాల ఆంజనేయులుగౌడ్, ఉపాధ్యక్షులుగా మంద పెంట య్య, చంద్రగాని రామకృష్ణ, ఎరుపుల ప్రేమ్‌రాజ్, బొబ్బిళి సాయి, కౌడి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా ఎండి.అఫ్రోజ్, సంయుక్త కార్యదర్శిగా పల్లె జంగారెడ్డి, కోశాధికారిగా శేషు హనుమంతరావు, ఆర్గనైజింగ్ కార్యదరి ్శగా గోపి లక్ష్మణ్‌లు ఎన్నికయ్యారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా తోట మహేష్, ఉపాధ్యక్షునిగి గంజి సాయి, ప్రధాన కార్యదర్శిగా చిన్నగల్ల బాబు, వర్కింగ్ ప్రసిడెంట్‌గా దేశం విజయ్, కోశాధికారిగా శివగళ్ల ధనరాజ్, సోషల్ మీడియా కన్వీనర్‌గా కడప పవన్‌లు ఎన్నికయ్యారు.

# మహనీయుల విగ్రహాల ఆవిష్కరణ

సంస్థాన్‌నారాయణపురం, జూన్ 4 ప్రభాతవార్త



సంస్థాన్‌నారాయణపురం మండలం మల్లారెడ్డిగూడెంలో నూతనంగా ఏర్పాటు చేసిన బాబు జగ్జీవన్‌రావు, బిఆర్. అంబేద్కర్ విగ్రహాలను ఆదివారం ఎమ్మెల్యే కూసు కుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఆవిష్క రించారు. కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్, జెడ్పీటిసి వీరమల్ల భానుమతి, మాజీ జెడ్పీటిసి బొల్ల శివశంకర్, బిసి సంక్షేమ సంఘం నాయకులు తదితరులున్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనము

బీబీనగర్, జూన్ 4 ప్రభాతవార్త



బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 2004-05 పదవ తరగతి పూర్వ విద్యార్థుల 18వ వార్షిక సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గతంలో పాఠశాలలో పనిచేసిన మధురానుభూతులను గుర్త చేసుకున్నారు. ఈ కార్యరకమంలో పూర్వ ఉపాధ్యాయులు వీరేశం, సత్యనారాయణ, రామయ్య, సుధాకర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, నరేందర్, శ్రీనివాస్‌లను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మహేందర్, శ్రీనివాస్, అభిలాష్, రవి, భాను ప్రకాష్, మహిపాల్‌రెడ్డి, పూర్ణిమ, ప్రేమలత, గీత, వీరబాబు, శంకర్, రాజశేఖర్, పెంటేష్, సురేష్, వెంకటేశం తదితరులున్నారు.

# నాణ్యతా ప్రమాణాలతో పనులు చేపట్టాలి

చౌటుప్పల్, జూన్ 4 ప్రభాతవార్త



నాణ్యతా ప్రమాణాలతో అబివృద్ధి పనులను చేపట్టాలని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. స్థానిక 13వ వార్డులో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను ఆయన ఆదివారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ 13వ వార్డులోని ప్రధాన సమస్య అయిన డ్రైనేజి పనులు, రోడ్డు నిర్మాణాలను చేపట్టడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్ సుల్తాన్ రాజు, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, కాలనీ వాసులు టి.నర్సింహా, వెంకటేశం, మహేష్, ఎవిఎన్.రావు, కానుగు నర్సింహా, మిర్యాల శ్రీహరి, దూడల అశోక్, కందగట్ల కిషన్, జంగయ్య, నాగరాజు, వేణు తదితరులున్నారు.

# బ్రాహ్మణ అర్చకసంఘ దిగ్గజం కొంకపాక వెంకటేశ్వరశర్మ మృతి

మేళ్ళచెరువు జూన్ 4 ప్రభాతవార్త



రాష్ట్రస్థాయి బ్రాహ్మణ సంఘ, అర్చక సంఘ దిగ్గజం, మేళ్ళచెరువు సాయిబాబా ఆలయ వ్యవస్థాపక చైర్మన్,వెంకటేశ్వర గోశాల చైర్మన్, శ్రీస్వయంభు శంభులింగేశ్వర ఆలయ విశ్రాంత ప్రధాన అర్చకులు, మేళ్ళచెరువులో మాట్లాడే దేవుడిగా మంచి పేరున్న పురోహితులు కొంకపాక వెంకటేశ్వర శర ్మ (76) అనా రోగ ్యంతో ఆదివారం మృతి చెందారు. రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండలస్థాయి, గ్రామస్థాయి అనేకమంది ప్రజాప్రతినిధులు, అధికారులు, బ్రాహ ్మణ అర ్చక సంఘాల పెద్దలు వెంకటేశ్వరశర్మ మృతి పట్ల తీవ్ర విచారాన్ని వ్యక్తం చేస్తూ సంతాపాన్ని సానుభూతిని తెలియజేశారు. సోమవారం ఉదయం నుండి భారీ స్థాయిలో వెంకటేశ్వరశర్మ అంతిమయాత్ర అంత్యక్రియలకుఏర్పాట్లు చేస్తున్నారు. మేళ్ళచెరువులో గల 6వేల కుటుంబాలలో మంచి పేరున్న మాట్లాడే దేవుడిగా ఉత్తమపేరున్న వెంకటేశ్వరశర్మ మృతి చెందటంతో గ్రామ ప్రజలంతా కంట నీరు పెడుతూ దుఖః సాగరంలో ఉన్నారు. స్థానిక ఆలయాల అభివృద్ధికి, భారీ స్థాయిలో సహాయ సహకారాలు అందించిన వెంకటేశ్వరశర్మ మృతి తీరనిలోటని ప్రతిఒక్కరు ఆవేదన వ్యక్తం చేసు్తన్నారు.

# కుల వృత్తులకు జీవం పోసింది కేసీఆర్ సర్కార్

- తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలి
- ముదిరాజ్ కమ్యూనిటీ భవన నిర్మాణానికి రూ.30లక్షల నిధులు
- నిధులు మంజూరు పట్ల హర్షం వ్యక్తం చేసిన ముదిరాజ్ కులస్తులు
- 9 ఏండ్లలో కరీంనగర్ అన్ని రంగాల్లో అభివృద్ధి
- మంత్రి గంగుల కమలాకర్‌ను సన్మానించిన ముదిరాజ్ కులస్తులు





**కరీంనగర్ ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలని, కుల వృత్తులకు జీవం పోసింది కేసీఆర్ సర్కారేనని బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. ఆదివారం రాంనగర్‌లోని పెద్దమ తల్లి దేవాలయాన్ని మంత్రి గంగుల కమలాకర్ దర్శించుకున్నారు. అసంపూర్తిగా ఉన్న కమ్యూనిటి హాల్ భవన నిర్మాణానికి ముదిరాజ్ కులస్తుల విజ్ఞప్తి మేరకు రూ.30లక్షల నిధులు మంజూరు చేశారు. తమ విజ్ఞప్తి మేరు నిధుల మంజూరు చేసిన గంగుల కమలాకర్‌ని ముదిరాజ్ కులస్తులు శాలువా కప్పి భారీ గజమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలని అన్ని కులాల ఆత్మగౌరవ భవనాలకు ప్రభుత్వ నిధులతోపాటు హైదరాబాద్ నడి ఒడ్డులో ఖరీదైన స్థలాలు మంజూరు చేసిందని గుర్తు చేశారు. కరీంనగర్ రామ్‌నగర్‌లోని ముదిరాజ్ కులస్తుల ఆత్మగౌరవ భవనానికి 30 లక్షల నిధులు మంజూరు చేసినట్లు వెల్లడించారు. అన్ని వర్గాల ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. భవన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. గత పాలకుల నిర్లక్ష్యంతో కరీంనగర్ అభివృద్ధిలో వెనుకబడిందని అన్నారు. ఎక్కడ చూసినా గుంతల రోడ్లు, అస్తవ్యస్తంగా మురికి కాలువలు దర్శనమిచ్చేయని అన్నారు. 9 ఏండ్ల తెలంగాణ పాలనలో కరీంనగర్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని అన్నారు. కరీంనగర్‌లో ఎక్కడ చూసినా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, నగర ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయని గుర్తు చేశారు. కరీంనగర్‌లో తీగల వంతెన, మానేర్ రివర్ ఫ్రంట్ వంటి ప్రాజెక్టులతో పూర్తయితే కరీంనగర్‌కు పర్యాటక శోభ సంతరించుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డ వేణి మధు, గ్రంధాలయ చైర్మన్ పొన్నం అనిల్ గౌడ్, బారాస నగర అధ్యక్షులు చల్లా హరిశంకర్, మాజీ కార్పొరేటర్లు పెంట సత్యం, వరాల నారాయణ, నాయకులు కొట్టే మల్లేశం, పలువురు ముదిరాజ్ కులస్తులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఈనెల 11న జగిత్యాల పట్టణంలో కవి సమ్మేళనం

- జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సాహిత్య దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణంలో ఈనెల 11వ తేదినా కవి సమ్మేళనం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష తెలిపారు.ఈ మేరకు ఆదివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు.జగిత్యాల పట్టణంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించే ఈ కవి సమ్మేళనం ఈనెల 11వ తేదినా సాయంత్రం 4.00 గంటలకు ప్రారంభం అవుతుందన్నారు.కవి సమ్మేళనంలో పాల్గొనే కవులు జగిత్యాల జిల్లాకు చెందిన వారై ఉండాలన్నారు.కవులు తమ తెలుగు,ఉర్దూ కవితలు కనిష్టంగా 20 పంక్తులు, గరిష్టంగా 26 పంక్తులు మించకుండా ఉండాలన్నారు. కవితాంశం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని నిర్వహించే సాహిత్య దినోత్సవం సందర్భంగా తెలంగాణ అస్తిత్వం తెలంగాణ ప్రగతి పూరితమైన కవితాంశంతో ఉండాలన్నారు.పఠించే కవితలు ఇంతకుముందు దినపత్రికలో,వార్తపత్రికలో,పుస్తకాలలో ప్రచురించబడి ఉండకూడదన్నారు.కవితాగానం చేసే తమ రచన ఒక కాపీని (కవితా సంకలనం కొరకు) కవి సమ్మేళనం సమయంలో నిర్వాహకులకు అందజేయాల్సి ఉంటుంది.ఆసక్తి గల కవులు తమ కవితా శీర్షికతో పాటు పేరును ఈనెల 7వ తేది సాయంత్రం 4.00 గంటల్లోగా ప్రభుత్వ ఉపాధ్యాయులు కటుకోజ్వల మనోహరాచారి వాట్సాప్ నంబర్ 94410 23599కు తమ పేరు, చిరునామా, మొబైల్ నెంబర్‌తో సహా పంపాలని కోరారు.తెలంగాణ అస్తిత్వం, ప్రగతి ప్రధానాంశంగా లేని కవితలు అనుమతించబడవని,నిర్దేశిత గడువులోగా పంపిన కవితలనే పరిగణలోకి తీసుకోబడుతాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.కవి సమ్మేళనంలో కవితలు చదివే కవులు జగిత్యాల పట్టణంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించే కవి సమ్మేళనంకు నిర్దేశిత సమయంకంటే అరగంట ముందు రావాలని,జిల్లా కలెక్టర్ తెలిపారు.



## ఆరోగ్యంగా ఉండేందుకు సైకిల్ నడపాలి

- సైకిల్ తొక్కడం వల్ల పర్యావరణానికి మేలు - జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్



మొదటి పేజీ తరువాయి..

ఆదివారం ప్రపంచ సైకిల్ దినోత్సవమును పురస్కరించుకొని కరీంనగర్ సైకిల్ క్లబ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆవరణలో సైకిలు పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని పేద విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. సైకిల్ తొక్కడం వల్ల పర్యావరణానికి మేలు చేయడమే కాకుండా శరీరానికి మంచి వ్యాయామం చేసినట్లు అవుతుందని, పర్యావరణాన్ని కాపాడడానికి సైక్లింగ్ ఒక మంచి మార్గమని అన్నారు. సైకిల్ తొక్కడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని, ప్రతి ఒక్కరూ రోజు కనీసం ఒక గంట సైకిల్ తొక్కాలని అన్నారు. తొక్కడం వల్ల శరీరంలో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని, గుండె జబ్బులు, పక్షవాతం, అధిక రక్తపోటు తగ్గుతాయని, మానసిక స్థితిని మెరుగుపరుస్తుందని, శరీరంలో ఒత్తిడి స్థాయిలను తగ్గిస్తుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా దారిద్య రేఖకు దిగువనన్న 5గురు పేద విద్యార్థులకు ఆయన సైకిల్లను పంపిణీ చేవారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ సైకిల్ క్లబ్ సభ్యులు ఘన్ శ్యామ్‌ఓజా, మేకల జయరాం పాల్గొన్నారు.

## కంటి దవాఖానకు, శాంతి నివాసంకు ఐఎస్ఓ సర్టిఫికెట్

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** లయన్ క్లబ్ ఆఫ్ కరీంనగర్‌లో ఆదివారం జరిగిన ఒక కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ డాక్టర్ భాస్కర్ మాదేకర్ కంటి దవాఖానకు ఐఎస్ఓ సర్టిఫికెట్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా శివయ్య ఐఎస్ఓ మాట్లాడుతూ.. ఆసుపత్రిలో గత సవంత్సరకాలంలో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాలను అభినందించారు. నూతనంగా కొన్ని పరికరాల వల్ల ప్రజలకు రోగ నిర్ధారణకు, ట్రీట్మెంట్‌కు ఎంతగానో ఉపయోగపడుతాయని అభినందించారు. అలాగే లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ నిర్వహిస్తున్న శాంతి నివాసం(హిందూ దహన సంస్కార వాటిక) ప్రాజెక్ట్‌లో ఉన్నటువంటి పలు సౌకర్యాలు, వైకుంఠ రథం, దహనం కొరకు నిర్మించిన ప్లాట్ఫార్మ్, స్త్రీలకు, పురుషులకు స్నానగదులు, ప్రజలకు కలిగిస్తున్న పలు సౌకర్యలను చూసి అభినందించారు. రెండు ప్రాజెక్టులు పాటిస్తున్న పలు ప్రామనలను చూసి ఐఎస్ఓ 9001:2015 సర్టిఫికెట్లను చైర్మన్ కొండ వేణుమూర్తి, చైర్మన్ కంటి దవాఖానకు, శాంతి నివాసం చైర్మన్ బొడ్ల కృష్ణకు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కొండ వేణుమూర్తి, చిదుర సురేష్, సింగం రాజు, బొడ్ల కృష్ణ పాల్గొన్నారు.



## ఎల్ యం డి ఎస్సై ప్రతిభ కు మంత్రి గంగుల ప్రశంస

**తిమ్మాపూర్,ప్రభాత వార్త:** తెలంగాణ ర్యాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ యం డి కాలనీ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న సబ్ ఇన్స్పెక్టర్ శీలం ప్రమోద్ రెడ్డి గారిని విధి నిర్వహాణలో ఉత్తమ ప్రతిభ కనబర్చినందుకు ఆదివారం కరీంనగర్‌లోని పోలీస్ హెడ్ క్వాటర్టర్స్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ,పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ ,జిల్లా కలెక్టర్ ఆర్వీ కర్ణన్ చేతుల మీదుగా ఉత్తమ పురస్కారం అందుకోవడం జరిగింది.ఏ ఎస్సై ఐ నజీమొద్దిన్,హాడ్ కానిస్టేబుల్స్ వి.లింగారెడ్డి, వి.శంకర్, ఏ.అంజనేయులు, పోలీస్ సిబ్బంది వి.శ్రీనివాస్, ఎస్.రాజ్‌కుమార్, లక్ష్మీనారాయణ కరీంనగర్ పోలీస్ కమీషనర్ ఎల్ సుబ్బారాయుడు చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందుకున్నారు.



వార్త
విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
సిరిసిల్ల జిల్లా: రుద్రంగి, బోయినపల్లి
జగిత్యాల: మేడిపల్లి, సారంగపూర్, బుగ్గారం
కరీంనగర్: కరీంనగర్ టౌన్, రూరల్, క్రైం, హుజూరాబాద్ టౌన్, రూరల్, మానకొండూర్
పెద్దపల్లి జిల్లా: పెద్దపల్లి టౌన్, రూరల్, క్రైం కమాన్‌పూర్, అంతర్గాం, రామగుండం
సంప్రదించాల్సిన చిరునామా
జె. వెంకటరత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364